

2లో...

## పాత గుట్టలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధీనంలోని పాతగుట్ట దేవాలయంలో ఈనెల 27 వరకు జరగనున్న అధ్యయనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 25, జనవరి 2026 | 16 పేజీలు


# నిఘా నీడలో.. ప్రయోగ.. పరీక్షలు

**పరికరాల కొనుగోలుకు పైసలు విడుదల**

**ఒక్కొక్క కళాశాలకు రూ. 50 వేలు మంజూరు**





**ఫిబ్రవరి 2 నుండి పరీక్షలు ప్రారంభం**

**పరీక్షల నిర్వహణకు 41 కేంద్రాలు ఏర్పాటు**

2లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు ప్రారంభించే ఏర్పాట్లలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే ఇంగ్లీష్ ప్రయోగ పరీక్షలు పూర్తయ్యాయి. ఎథిక్స్, ఎన్విరాన్మెంట్ పరీక్షలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 2 నుంచి ఎంపీసీ, బైపిసి విద్యార్థులకు రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, జంతు శాస్త్రం, భౌతిక శాస్త్రం ప్రయోగ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. నాలుగు విడతల్లో ఈ ప్రయోగ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేస్తున్నారు. సైన్స్ విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో ప్రయోగ పరీక్షలు కళాశాలలో ప్రాక్టీస్ చేయించారు. ప్రయోగ పరీక్షలకు సంబంధించి అవగాహన కల్పించారు.

# కొరవడిన.. సహకారం

- 8 ఏళ్లుగా నిలిచిపోయిన ఎన్నికలు
- ఇప్పటికే 15 సార్లు పర్సన్ ఇంచార్జి కమిటీ పొడిగింపు
- మార్చి 10తో ముగియనున్న పొడిగించిన గడువు
- పెరుగుతున్న ముడి సరుకులు ధరలు
- ప్రింటింగ్ చీరల వైపు మొగ్గుతున్న మహిళలు
- చేనేత పొదుపుపై కమ్ముకున్న నీలి నీడలు
- లబ్ధిదారుల ఖాతాల్లో అసంపూర్తిగానే రుణమాఫీ నిధులు జమ

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):**

ఒకప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన చేనేత రంగం నేడు సహకారం లేక అస్తవ్యస్తంగా మారింది. సహకార సంఘాల నిర్వాహణ నిర్వీర్యమవడంతో చేనేత కార్మికుల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. జిల్లాలోని చేనేత సహకార సంఘాల్లో గత ఎనిమిదేళ్లుగా ఎన్నికలు నిర్వహించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.



2లో..

**నిర్వీర్యం అవుతున్న చేనేత సంఘాలు**



2లో..

# పోలీస్ ఫిట్‌గా ఉన్నప్పుడే సమాజం ఫిట్‌గా ఉంటుంది

**పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ**

సూర్యాపేట, జనవరి 24, ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు సిబ్బందికి వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కలక్టర్ తేజస్ నందలాల్ పవార్ , జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్య అతిధులుగా హాజరై కార్యక్రమ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, సూర్యాపేట పట్టణానికి చెందిన హెల్తీఫై ఆస్పటల్ యాజమాన్య సహకారం తో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది.

# నిఘా నీడలో ప్రయోగ పరీక్షలు

**(మొదటి పేజీ తరువాయి..)**

గత కొద్ది రోజులుగా పరికరాలు లేకపోయినప్పటికీ ఉన్న వాటితోనే విద్యార్థులకు కళాశాలల్లో ప్రయోగశాలలో ప్రయోగ పరీక్షలు ప్రాక్టీస్ చేయించి పరీక్షలకు సిద్ధం చేశారు. ఈ సంవత్సరం ఈ ప్రయోగ పరీక్షలు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నిర్వహించేలా ఇంటర్ బోర్డు ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో అందుకు అనుగుణంగా పరీక్షల నిర్వహణకు అధికారులు సిద్ధమయ్యారు. కాలేజీల్లో ప్రయోగాలను ప్రాక్టీస్ చేయించేందుకు పరికరాలు సరిపడా లేకపోవడంతో ఇబ్బందులు పడ్డ లెక్చరర్లకు ప్రభుత్వము నిధులు విడుదల చేయడంతో ఇబ్బందులు తొలిగాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు ప్రయోగ పరికరాలు, రసాయనాల కొనుగోలుకు ఒక్కొక్క కాలేజీకి రూ. 50 వేలు విడుదల చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఇబ్బందులు తొలిగాయి. సూర్యాపేట జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. 30 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూల్స్ 9, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు 8, బీసీ వెల్ఫేర్ కళాశాలలు 8 ఉన్నాయి. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు 15, మైనార్టీ వెల్ఫేర్ కళాశాలలు 4, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలు 3 ఉన్నాయి. వీటిల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 8,500 ఉన్నారు. ద్వితీయ సంవత్సరంలో 7,900 మంది విద్యార్థులు ఉన్నారు. ఫిబ్రవరి 2 నుంచి ప్రాక్టికల్ పరీక్షలకు సైన్స్ విద్యార్థులు హాజర య్యేందుకు సిద్ధమయ్యారు. ప్రైవేటు కళాశాలలు సెల్ఫ్ సెంటర్లలో పరీక్షలు నిర్వహించుకోవచ్చు. ఇక ప్రయోగ పరీక్షలు నిఘా నీడలో నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఒక్కొక్క ప్రయోగశాలలో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల సమక్షంలో ప్రయోగ పరీక్షలు జరుగుతాయి. వాయిస్, వీడియో రికార్డింగ్ సిసి కెమెరాల్లో అవుతుంది. సీసీ కెమెరాలు ఇంటర్మీడియట్ బోర్డుకు అనుసంధానమై ఉంటాయి. ఈ నేపథ్యంలో పకడ్బందీగా ప్రయోగ పరీక్షలను నిర్వహించేం దుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట జిల్లాలో 41 ప్రయోగ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సౌకర్యాల ను కల్పించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు కావలసిన లెక్చరర్లను నియమించారు. బ్యాచుల వారీగా ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశారు. ఇది ఇలా ఉండగా ప్రయోగ పరికరాలు, రసాయనాల కొనుగోలుకు మంజూరైన నిధులను ఖర్చు చేసేందుకు అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. టెండర్లు పిలిచి పరికరాలు, రసాయనాలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఫిబ్రవరి 27 నుంచి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు కూడా సీసీ కెమెరాల నిఘా నీడలో నిర్వహించేందుకు అధికారులు ఇప్పటినుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. పలు రకాల పరీక్షలతో పాటు ప్రీఫైనల్ పరీక్షలు కూడా నిర్వహించారు. ఎంసెట్ కోచింగ్ కూడా ఇచ్చారు. ఎఫ్ ఆర్ ఎస్ అమలు చేయడంతో విద్యార్థులు హాజరు శాతం పెరిగింది. ముందస్తుగానే ప్రచారం నిర్వహించడంతో ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రగతిని వారి తల్లిదండ్రులకు లెక్చరర్లు తెలియజేశారు. కళాశాలకు హాజరు కాని విద్యార్థుల వివరాలను వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియపరచి కళాశాలలకు క్రమం తప్పకుండా వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేయడంతో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు హాజరు శాతం కూడా పెరిగింది. పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించి మెరుగైన ఫలితాలను సాధించే దిశగా ఇంటర్ విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్లు చర్యలు తీసుకుంటున్నారు.



# పాత గుట్టలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

రెండవ రోజు రామానుజల మూర్తిని పొరపాటు సేవలో అదృష్టంపజేసి ఆలయ తిరుమల వీధులలో మంగళ వాయిద్యాలతో భాజ భజన్త్రీలతో ఆలయ అర్చకులు చదివే వేదమంత్రాల మధ్య ఊరేగించారు. స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు వేద పండితులు రుత్వికులు చదివే వేద పారాయణముల మధ్య స్నపన తిరువంజనం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ నరసింహమూర్తి డిఇఓ దూర్వాల భాస్కర శర్మ ఆలయ అధికారులు సురేందర్ రెడ్డి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కొరవడిన సహకారం

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రజాస్వామ్య పద్ధతిలో పాలక మండళ్లు లేకపోవడంతో, ప్రస్తుతం పర్సన్ ఇన్చార్జి కమిటీలే పాలన సాగిస్తున్నాయి. ఇప్పటికే 15 సార్లు ఈ కమిటీల గడువు పొడిగింపు జరగడం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెబుతోంది. తాజా పొడిగింపు గడువు మార్చి 10తో ముగియనుండగా, ఆ తర్వాత ఏ నిర్ణయం తీసుకుంటారోనన్న ఆందోళన చేనేత వర్గాల్లో నెలకొంది. వాస్తవంగా 2018 ఫిబ్రవరి 10 తో పాలకవర్గాల గడువు ముగిసింది. ఇదిలా ఉండగా, ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగడం చేనేత కార్మికులను మరింత కుంగదీస్తోంది. పత్తి నూలు, రంగులు, రసాయనాలు, డైయింగ్ ఖర్చులు పెరగడంతో సంప్రదాయ చేనేత ఉత్పత్తి భారంగా మారింది. ఫలితంగా చాలా మంది మహిళా కార్మికులు ప్రింటింగ్ చీరల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది తాత్కాలిక ఉపాధి ఇచ్చినా, సంప్రదాయ నైపుణ్యానికి ముప్పుగా మారుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావడంలేదు. అర్హులైన చేనేత కార్మికులు బ్యాంకులు, సహకార సంఘాల చుట్టూ తిరుగుతున్నా స్పష్టమైన సమాధానాలు లభించడం లేదని వాపోతున్నారు. రుణ భారం తగ్గుతుందన్న ఆశ నెరవేరకపోవడంతో చేనేత పొదుపు వ్యవస్థ పూర్తిగా కుదేలవుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 2803 చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధుల కింద 23.25 కోట్ల నిధులు మాఫీ జరగాల్సి ఉంది. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 23 80 మంది చేనేత కార్మికులకు 19.25 కోట్ల నిధులు కార్మికుల ఖాతాలో జమ చేయవలసి ఉంది.

డిసెంబర్ నెలలో ఇందులో సగం డబ్బులను జిల్లాకు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని శుక్రవారం జిల్లాలో పంపిణీ చేయడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేనేత పొదుపు పథకాన్ని గత ఏప్రిల్ నెలలో అంకురార్పణ చేసింది ఈ పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లాలోని 48 చేనేత సహకార సంఘాల పరిధిలో 67 71 చేనేత మగ్గాలు, 2240 మరమగ్గాలు పనిచేస్తున్నాయి. ఇదిలా ఉండగా వీటి ద్వారా సుమారుగా జిల్లాలో 13503 మంది చేనేత కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఇది ఇలా ఉండగా గత సంవత్సరం ఏప్రిల్ నెలలో చేనేత కార్మికులకు సంక్షేమం దృష్టిలో పెట్టుకొని తేనే తప్ప పథకాన్ని ప్రారంభించింది ఈ పథకం కింద చేనేత కార్మికులు ఒక్కొక్కరు ప్రతినెల రూ.1200 లు జమ చేస్తే ప్రభుత్వం రెట్టింపు అనగా 2400, అనుబంధ కార్మికులు 800 చెల్లిస్తే ప్రభుత్వం రెట్టింపు అనగా 1600 చొప్పున యాదాద్రి భువనగిరి జిల్లాలో 10790 మంది లబ్ధిదారులకు చెల్లింపులు జరిగేలా ప్రభుత్వానికి నివేదికలు పంపించాను. ఈ నిధులు సైతం గత సంవత్సరం మే వరకే పంపిణీ జరిగింది. ప్రతి నెల చేనేత పొదుపు కింద రూ.2. 17 కోట్ల చొప్పున చేనేత కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సింది. ఏడు నెలలుగా ఈ ప్రక్రియ సైతం నిలిచిపోయింది.

వీటికి తోడు చనిపోయిన చేనేత కార్మికుల సైతం అందాల్సిన బీమా పరిహారం సైతం సకాలంలో చెల్లింపులు జరగడంలేదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .చేనేసహకార సంఘాల ఎన్నికలు నిర్వహించి నూతన పాలక మండళ్లు ఏర్పడితేనే రంగానికి పునర్జీవనం వస్తుందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. లేకపోతే, చేనేత వృత్తి క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని కార్మిక సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలి రుణమాఫీ నిధులు ఖాతాల్లో జమ చేయాలిముడి సరుకులపై సబ్సిడీ అందించాలిఅని చేనేత వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. లేకపోతే, తరతరాలుగా కొనసాగుతున్న చేనేత కళ చరిత్రలో ఒక అధ్యాయంగా మిగిలిపోతుందనే భయం వెంటాడుతోంది.

# పోలీస్ ఫిట్‌గా ఉన్నప్పుడే సమాజం ఫిట్‌గా ఉంటుంది

**(మొదటి పేజీ తరువాయి..)**




పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలి. పోలీస్ ఫిట్ గా ఉన్నప్పుడే సమాజం ఫిట్ గా ఉంటుంది అని జిల్లా కలక్టర్ తేజస్ నందులాల్ పవార్ ఐఏఎస్ గారు అన్నారు, పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యుల సంక్షేమంలో జిల్లా ఎస్పి నరసింహ చొరవ ప్రశంసనీయం అని కలక్టర్ తెలిపినారు. పోలీసు సిబ్బంది విరామం లేకుండా విధులు నిర్వర్తిస్తూ కుటుంబాల ఆరోగ్యం పట్ల, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేస్తుంటారు, పని భారం కారణంగా సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోలేక పోతున్నారు. సిబ్బంది సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా వైద్య శిభిరం పోలీసు సిబ్బందికి వారి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగకరం అని కలక్టర్ అన్నారు. సిబ్బంది సంక్షేమ కోసం ఆలోచన చేసి ఇంత పెద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసిన జిల్లా పోలీసు శాఖ కు ఎస్పీ గారి అభినందనలు తెలిపినారు. జిల్లా పోలీసు సంక్షేమం కోసం ఎస్పీ ఆధ్వర్యంలో అత్యాధునిక సదుపాయాలతో జిమ్ సెంటర్, సెంట్రల్ ప్రొవిజినల్ క్యాంటీన్ కూడా ఏర్పాటు చేశారు, క్రీడా మైదానాలు అభివృద్ధి చేశారు అని కలక్టర్ గారు గుర్తు చేశారు. జిల్లాఎస్పీనరసింహ, మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తానని తెలిపారు. పని ఒత్తిడి, పని భారంతో సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోక చాలామంది సిబ్బంది అనారోగ్యాలతో, బాధపడుతున్నారని అన్నారు. విధులు నిర్వహిస్తూనే కుటుంబ బాధ్యతలను, వ్యక్తిగత ఆరోగ్యాన్ని శ్రద్ధ వహించాలని తెలిపారు. సరైన సమయంలో దూరప్రాంతాలకు వెళ్లి వైద్య పరీక్షలు, చేయించుకోలేకపోతున్నారని దీనిలో భాగంగానే ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు సిబ్బంది సంక్షేమ దృష్ట్యా కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలు అందుబాటులోకి తెచ్చామని ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సిబ్బందికి మరియు సిబ్బంది కుటుంబాలకు వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందని అన్నారు. గడచిన కొద్ది రోజులుగా పోలీసు సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని ఎస్పీ అభినందించారు. దీర్ఘకాలిక వ్యాధులకు సైతం ఈ వైద్య శిబిరం ద్వారా చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. పరీక్షల అనంతరం అవసరమైన మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరం నిర్వహించడం కోసం సూర్యాపేట పట్టణానికి చెందిన హెల్తీపై హాస్పిటల్ యాజమాన్యం, సూర్యాపేట జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్, జిల్లా ప్రభుత్వ వైద్య శాల వైద్యులు కృషి చేశాయని వారందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున అభినందనలు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎస్పీ అన్నారు. ఈ శిబిరం ద్వారా జనరల్ మెడిసిన్, గైనకాలజి, ఎముకలు, నర్సింగ్ సేవలు, క్రిటికల్ కేర్, పిల్లలు వైద్య నిపుణులు, పంటి వైద్య నిపుణులు, వినికిడి నిపుణులు పాల్గొని వైద్య సేవలు అందించారు అన్నారు. అలాగే రక్త పరీక్షలు, గుండె పరీక్షలు, కిడ్నీ, కలయము, కొలస్ట్రాల్ పరీక్షలు చేయడం జరిగినది. జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్య బృందం, హెల్తీ ఫై హాస్పటల్ వైద్య బృందం, జిల్లా మరియు సూర్యాపేట పట్టణ కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్, ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ వారు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పిలు రవీందర్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఆసుపత్రి వైద్యులు గీతాలక్ష్మి, డిఎస్పీలు ప్రసన్న కుమార్, నర్సింహాచారి, సిఐలు వెంకటయ్య, రాజశేఖర్ ఆర్ఐ లు ప్రవీణ్ కుమార్, జానయ్య, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయి రాం, సురేష్, అశోక్, పోలీస్ సంఘం అధ్యక్షులు రామ చందర్ గౌడ్, సభ్యులు వెంకన్న, అంజన్ రెడ్డి, వెంక య్య, సైదాబి, హెల్తీ ఫై అస్పటల్ నిర్వాహకులు చలపతిరావు, జిల్లా సూర్యాపేట పట్టణ కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్, ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ వారు యానా ప్రభాకర్, పెండెం విజయ్, ముషం హరి, శ్రీనివాస్, వైద్య బృందం, సిబ్బంది ఉన్నారు.

# బిజెపి మతసామరస్యాన్ని, దేశభక్తిని పెంపొందిస్తుంది

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు

చింతపల్లి, జనవరి 24, ప్రభాతవార్త:



ఇటీవల కొంతమంది షిరిడీ సాయిబాబాపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను, సాయిబాబా భక్తులను కించ పరుస్తూ, దుర్భాషలాడిన విషయాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలోని శిరిడీ సాయి భక్త సంఘాలవారు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ విషయాన్ని పరిశీలించిన పిమ్మట రామచంద్రరావు మాట్లాడుతూ షిరిడీ సాయిబాబాపై చేసిన అనుచిత వ్యాఖ్యలన్నిటిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు బీజేపీ విధానాలకు పూర్తి వ్యతిరేకం అని స్పష్టం చేశారు. తమ పార్టీ సమాజంలో ఐక్యతని, మతసామరస్యాన్ని, దేశభక్తిని పెంపొందించే విధంగా పనిచేస్తుంది కానీ, వ్యక్తుల మధ్య ప్రాంతాల మధ్య విభేదాలను ఎప్పటికీ సమర్థించదని అన్నారు. కోట్లాది మంది షిరిడీ సాయిబాబా భక్తుల మానోభావాలను కించపరిచే విధంగా కొంత మంది చేస్తున్న వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ షిరిడీ సాయిబాబా భక్తులందరికీ క్షమాపణ చెప్పాలని బిజెపిపార్టీ సూచన చేస్తూ సోషల్ మీడియా మాద్యమాలలో ఉన్న సంబంధిత వీడియోలను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతున్నామని ఆయన అన్నారు. ఇకపై భవిష్యత్తులో బిజెపి పార్టీలో ఉన్న వారు ఎవరూ భక్తుల హృదయాలను గాయపరిచే విధంగా ఇటువంటి వ్యాఖ్యలను చేసి సమాజంలో వివాదలకు తావు ఇవ్వకుండా చూస్తామని రాంచందర్‌రావు శ్రీ షిరిడీ సాయి భక్తులకు హామీ ఇచ్చారు. ఆయన హామీ ఇవ్వడంపట్ల సాయిబాబా భక్తులందరి తరఫున షిరిడి సాయి భక్త సమాజాలు కృతజ్ఞతలు తెలపడమే కాకుండా శ్రీ సాయిబాబా వారి ప్రసాదాన్ని అందచేసి సాయిబాబా శాలువతో సత్కరించినట్లు బాబా భక్తులు తెలిపారు. సాయిబాబా భక్తులు, వివిధ సాయిబాబా దేవాలయాల నుండి రాజవర్ధన్, మంచికంటి ధనుంజయ, గుండా మల్లయ్య, మైనంపాటి ప్రసాద్, పివీ సాయిభాను ప్రతాప్, సాయి శ్రీనివాస్ తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

## సంతోష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన యాదగిరి



కట్టంగూర్, జనవరి 24, ప్రభాతవార్త,

మండల కేంద్రానికి చెందిన ఎరుకల సంతోష్ గౌడ్ శుక్రవారం మృతి చెందిగా ఆయన కుటుంబాన్ని శనివారం కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివశంకర్, కొంపెల్లి యాదయ్య గౌడ్, అయితగోని నరసింహ గౌడ్, బుచ్చాల వెంకన్న గౌడ్, మర్రి రాజరత్నం, గోషిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, ఎరుకల సైదులు గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, మైనం ఉమా అంబేద్కర్, యర్కల శశిధర్ బొమ్మగాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 24




జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం ను శనివారం మండల కేంద్రంలోని నార్కెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా బాల్యవివాహాలు, సేవ్ గర్ల్ చైల్డ్, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ఆన్ గర్ల్ చైల్డ్, సైబర్ బుల్లియింగ్, డిజిటల్ వయోలెన్స్ ఆన్ గర్ల్స్ అనే అంశాలపై పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి నసారా తబస్సుమ్, రెండవ బహుమతి గాయత్రి, మూడవ బహుమతి చైత్రిని కి లభించినవి. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకులు రాములు, ఉపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్ సరిత, గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ప్రాజెక్టు ప్రతిపాదనల రచనపై వర్క్ షాప్

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 24

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ,బీస్ హైదరాబాద్ ఎం జి యు అధ్యాపకులకు ప్రాజెక్టు ప్రతిపాదనల రచన పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. బీస్ సంస్థ ప్రతినిధులు ఆచార్య నందూరి సత్యనారాయణ డా. శ్రీనివాసమూర్తి హాజరై పరిశోధన ప్రతిపాదనల తయారీ విధానం, మెలకువలు, అధ్యాపకులతో చర్చించారు. 100 కోట్ల భారతావని లో ఉన్నత విద్య సంస్థల నుండి మేలైన పరిశోధనలు రావాలని, విశ్వవిద్యాలయ కేంద్రం గా మరిన్ని సవాళ్లకు పరిష్కారాలు అందించాలన్నారు. అనంతరం అధ్యాపకులు రూపొందించిన ప్రతిపాదనలపై చర్చించి తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వసంత, ఇంజనీరింగ్ కళాశాల అడ్జస్ట్ ప్రొఫెసర్ సాంబశివరావు, డా వై ప్రశాంతి, డా మాధురి, డా రామచందర్ గౌడ్, డా కళ్యాణి పాల్గొన్నారు.

## గ్రామ భద్రతకు మేము సైతం...

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 24



ంో జు ంో జు క  ం పెరుగుతున్న నేరాలు, దారిదోపిడి దొంగతనాలు అదుపు చేయడానికి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు కు మేము సైతం అంటూ ముందుకు వచ్చారు ఆ గ్రామస్తులు. ఏపీ లింగోటం గ్రామంలో నేరాలు, దారి దోపిడీ, దొంగతనాలు అదుపు చేయుటకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ పాలకవర్గం నిర్ణయించింది. తమకు సహకరించాలని దాతలను కోరగా గ్రామానికి చెందిన ఉగేపల్లి నరసింహ 60 వేల రూపాయలను సర్పంచ్ పనస సరోజా వెంకటయ్య కు అందజేశారు. సరోజ వెంకటయ్య మాట్లాడుతూ గ్రామంలోని పెద్దలు మరియు యువకులు ఇలాంటి మంచి కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొరివి శంకర్, వార్డు సభ్యులు దాసరి రమాదేవి సైదులు, ఎరుకొండ వేణు, గ్రామ పెద్దలు కొత్తపేట రఘుమాచారి, శేఖర్, పంజాల శేఖర్ పాల్గొన్నారు.

## లేబర్ అధికారి కార్యాలయంలో ఏసీబీ దాడులు

కోదాడ, జనవరి 24, ప్రభాతవార్త:

కోదాడ పట్టణంలోని లేబర్ అధికారి కార్యాలయంలో శనివారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. లేబర్ కార్డుల మంజూరులో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయన్న సమాచారంతో ఈ సోదాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని ఓ మీసేవ కేంద్రం వేదికగా లేబర్ కార్డుల జారీ ప్రక్రియలో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో లేబర్ కార్యాలయంతో పాటు సంబంధిత రికార్డులను పరిశీలించారు. సోదాల్లో భాగంగా పలు కీలక ధ్రువపత్రాలు, అధికారిక దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అక్రమ లావాదేవీలకు సంబంధించి మరిన్ని ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.




## కట్టంగూర్ మాజీ ఎంపీపీ గుండా నర్సిరెడ్డి మృతి

కట్టంగూర్, జనవరి 24, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల పరిషత్ తొలి అధ్యక్షులు గుండా నర్సిరెడ్డి మృతి చెందారు. మండలంలోని చెరువు అన్నారం గ్రామానికి చెందిన గుండా నర్సిరెడ్డి తొలిసారి ఎంపీపీగా అయినా అనంతరం కట్టంగూర్ లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలో మంచి ఆదర్శ నాయకుడిగా గుండా నర్సిరెడ్డికి పేరుంది. ఆయన మృతి పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి, నాయకులు, వివిధ సంఘాలు ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్ , గ్రామ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనరసింహ గౌడ్, వివిధ పార్టీల నాయకులు గడుసు శంకర్ రెడ్డి, చిట్యాల రాజిరెడ్డి, పున్న ఆగయ్య, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, గట్టిగొర్ల సత్తయ్య, అంతటి శ్రీనివాస్, చెగోని జనార్ధన్ గౌడ్, నోముల వెంకటేశ్వర్లు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎడ్ల సైదులు, ఇతర ఉపాధ్యాయ సంఘం నాయకులు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులకు పాల్గొన్నారు. కాగా మాజీ ఎంపీపీ నర్సిరెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు

రాజాపేట జనవరి 24 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం రెవెన్యూ పరిధిలోని వాగు నుండి యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ అక్రమంగా ఇసుక తరలిస్తుండగా శనివారం కేసు నమోదు చేసినట్లు స్టేషన్ ఇన్చార్జి ప్రకాష్ తెలిపారు. ఆరే నర్సింలు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని అప్పగించి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు

## అంజయ్య మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 24

నెమ్మాని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న తండ్రి అంజయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు శాసనసభ్యులు వేముల వీరేశం. అంజయ్య మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు. నివాళులర్పించిన వారిలో నార్కట్పల్లి సర్పంచ్ భరత్ కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## గుర్తు తెలియని వాహన ఢీ కొని వ్యక్తి మృతి

హుజూర్ నగర్ క్రైమ్, జనవరి24, ప్రభాతవార్త:

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామ శివారులో జరిగింది. స్థానికులు





మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన పొదిల సైదులు (34) వ్యవసాయ కూలీ, ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ మేళ్లచెరువు గ్రామము లో నివసిస్తున్నాడు. ఈ క్రమములో హుజూర్ నగర్ లో పనిఉందని గ్రామంలోని తెలిసిన వారి ద్విచక్ర వాహనం తీసుకుని శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. హై వెంబర్ 167 లో గోపాలపురం నుండి హుజూర్ నగర్ వైపు వస్తుండగా ట్రక్ లే బై సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో సైదులు కు తలకు, కాళ్ళకు తీవ్రగాయాలు అయ్యాయి. ప్రమాదం గమనించిన స్థానికులు108 కి సమాచారమిచ్చి హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

# పోలీసుల చిత్రహింసలతోనే రాజేష్ మృతి

**దాడులు చేస్తే ప్రతిదాడులుంటాయి.....**
**రాబోయే ప్రభుత్వం బీఆర్ఎస్ దే**
**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.**

కోదాడ, జనవరి 24, ప్రభాతవార్త: .

మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతుల కనుసన్నలలో కోదాడ నియోజకవర్గంలో పోలీసు గుండాల రాజ్యం వర్ధిల్లుతుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. శనివారం దళిత బిడ్డ రాజేష్ మరణం తీరుకు నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చలో కోదాడ భారీ ర్యాలీ నిర్వహించి ఆయన మాట్లాడారు. రాజేష్ దుర్మరణం పాలై 68 రోజులు కావస్తున్నప్పటికీ ఇప్పటికీ బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేయకపోవడం శోచనీయమన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రాజేష్ పోలీసుల చిత్రహింసలతో మరణించాడని ఆధారాలతో సహా నిరూపించినప్పటికీ, అందుకు బాధ్యుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ని ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కనుకనే సురేష్ రెడ్డిని ఉత్తమ దంపతులు కాపాడుతున్న విషయం స్పష్టమైందన్నారు. రాజేష్ మరణం కన్నా ఎస్సై ఉద్యోగంలో కొనసాగటమే వారికి అవసరమని, దళితుల ప్రాణాలంటే వారికి లెక్కే లేదని అవగతమ వుతుందన్నారు. రాజేష్ మరణంలో విచారణ నుండి పోస్టుమార్టం వరకు పారదర్శకంగా జరగలేదన్నారు. ఈ కేసులో కక్ష సాధింపుతో తన పేరును చెప్పాలని రాజేష్ పై ఒత్తిడి తీసుకొచ్చిన విషయాన్ని మందకృష్ణ మాదిగ స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాజేష్ హత్యకు కారణమైన దోషులను శిక్షించేంతవరకు మందకృష్ణ మాదిగ దళిత సంఘాలతో కలిసి తమ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. అధికార పార్టీతో కలిసి



పోలీసులు టిఆర్ఎస్ శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో తమ పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకోవడంతో జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకుల పై దాడులు నిర్వహించటం, ఆస్తులు తగలబెట్టడం, పార్టీ దిమ్మెలు పగలగొట్టడం వంటి ఘటనలకు పాల్పడుతున్నప్పటికీ పోలీసులు చూస్తూ ఊరుకున్నారే తప్ప ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇక అక్రమ కేసులు బనాయిస్తే సహించేది లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పట్టణ సీఐ అధికార పార్టీకి ఏజెంట్గా వ్యవహరిస్తూ కోదాడలో ఇసుక, మద్యం, మట్టి మాఫియాలతో ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. టిఆర్ఎస్ కార్యకర్తలను వ్యక్తిగత లక్ష్యంగా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని భవిష్యత్తులో కూడా ఇలా కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పోలీసులనుహెచ్చరించారు. కోదాడలో టూరిస్ట్ పాలన షాడో ఎమ్మెల్యేల రాజ్యం నడుస్తుందని , మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తనను రాజకీయంగా ఎదుర్కోలేక తనపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తే భయపడేది లేదన్నారు. ఉద్యమాలు, దాడులు తాను విద్యార్థి దశలోనే చవిచూశానని, ఇప్పటికైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. ఇప్పటికీ తనకు బాధ్యతాయుతంగా బాధ్యతలు నిర్వహించే పోలీసులంటే. చట్టాలంటే గౌరవం ఉందన్నారు. తాను ఎప్పుడూ అధికారులతో గౌరవంగా ఉండే వాడినని, అర్ధరాత్రి వేళల్లో అధికారులతో మంత్రివర్యులు ఎలా మాట్లాడతారో ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. ఇప్పటివరకు అధికార పార్టీ నాయకులు, వారి అనుచరుల దాడులు పోలీసులు పట్టించుకోకపోయినప్పటికీ ఓపికతో భరించామని, రాబోయే రోజుల్లో దాడులకు ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. పోలీసులు, అధికారులు చట్టాన్ని రక్షించేందుకే జీతాలు ఇస్తున్నారని అధికార పార్టీకి వత్తాసు పలికేందుకు కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తమ నేత కెసిఆర్ గాంధీ మార్గంలో శాంతియుతంగా 14 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించారని, తాము కూడా అదే బాటలో పయనిస్తున్నామని, అయితే మంచితనాన్ని చేతగానితనంగా తీసుకుంటే మాత్రం పరిస్థితులు వేరేగా ఉంటాయన్నారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, అన్ని వర్గాల ప్రజలు తిరిగి కేసీఆర్ను ముఖ్యమంత్రిగా చూడాలని ఎదురుచూస్తున్నారన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కోదాడలో ఈ ర్యాలీ చూస్తుంటే రెండు సంవత్సరాల రేవంత్ పాలన ఏ స్థాయికి దిగజారిందో స్పష్టం చేస్తుందన్నారు. రానున్నది బిఆర్ఎస్ రాజ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ దళితుల ప్రాణాలంటే ఉత్తంకుమార్ రెడ్డికి గడ్డి పోచలా ఉందని విమర్శించారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కాగా రాజేష్ తల్లి లలితమ్మ మాట్లాడుతూ తన బిడ్డకు జరిగిన అన్యాయం ఎవరికీ జరగకూడదని, న్యాయం జరిగేదాకా అండగా ఉండాలని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ర్యాలీలో బిఆర్ఎస్ నాయకులు పైడిమరి సత్యబాబు, నయీమ్, సుంకర అజయ్ కుమార్, కవిత రెడ్డి, ఆరు మండలాల పార్టీ బాధ్యులు వేలాదిమంది టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నడిగూడెం, జనవరి 24, ప్రభాతవార్త :

స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు విద్యాశాఖ మంత్రిగా, డి ఈ ఓ ,ఎంఈఓ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పాత్రలో పాఠశాలలో పాఠ్యాంశాలు బోధించిన తీరు ఆకట్టుకుంది. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చదువుతోపాటు అన్ని కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వామ్యమై భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ బుస్సా మహేష్, ప్రిన్సిపల్ బుస్సా సులోచన కోరారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరాజ్, సైదులు, రాంబాబు, లక్ష్మి, రజియా, నాగమణి, భవాని, శిరీష, స్వప్న ,వీర కుమారి, సాజిద, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ

నడిగూడెం, జనవరి 24, ప్రభాతవార్త :



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ పెంపటి రామారావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్ తనిఖీ చేశారు. మెనూ సక్రమంగా పాటించాలని ఏజెన్సీల సభ్యులకు సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్ ను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు దెబ్బ తినటంతో పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.4 వేలు విరాళం నడిగూడెం, జనవరి 24, ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల కొనుగోలు నిమిత్తం పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ సందీప్ కుమార్ రూ. 4 వేలు విరాళం అందజేశారని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు.

## డిగ్రీ కళాశాల పరీక్ష ఫలితాలు విడుదల.

కోదాడ, జనవరి 24, ప్రభాతవార్త:



స్థానిక కే ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల 2025 2026 విద్యా సంవత్సరం యూజీ మొదటి మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను శనివారం ఎంజి యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఉపేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ బోళ్ళ సైదిరెడ్డి లు విడుదల చేశారు. ఫలితాలలో బిఏ మొదటి సంవత్సరం సెమ్ 1 లో 17.61 , మూడవ సెమిస్టర్ లో 47.89 , బీకాం మొదటి సెమిస్టర్ లో 21.13 , బీకాం మూడవ సెమిస్టర్ లో 37.84 , బీఎస్సీ ఫిజికల్ సైన్స్ మొదటి సెమిస్టర్ లో 23.0 , మూడవ సెమిస్టర్ లో 61.54 , బీఎస్సీ లైఫ్ సైన్స్ మొదటి సెమిస్టర్ లో 27.50 , మూడో సెమి స్టర్ లో 45.0 ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి మేడం తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ బ్రాంచ్ కోఆర్డినేటర్ కే నాగిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై టాలెంట్ టెస్ట్



కోదాడ, జనవరి 24, ప్రభాతవార్త:

గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో శనివారం బాల బాలికలకు రాజ్యాంగంపై టాలెంట్ టెస్ట్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా జన చైతన్య వేదిక సభ్యులు రాజ్యాంగ అవసరాన్ని, దాన్ని కాపాడుకోవాల్సి నటువంటి బాధ్యతను విద్యార్థులకు వివరించారు రాజ్యాంగం విద్యార్థిని విద్యార్థులకు నిర్బంధ ఉచిత విద్యను హక్కుగా ప్రసాదించటం, బాధ్యతగల పౌరులుగా తయారు చేసే బాధ్యతను భుజాన వేసుకుందన్నారు. అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్మించబడ్డ రాజ్యాంగం భారతదేశ సామాజిక అవసరాల ను గుర్తించి అంతరాలు లేని సమాజాన్ని పునర్ నిర్మించే కర్తవ్యాన్ని తెలిపిందన్నారు. మనకు మన హక్కులు ఏమిటో తెలియజేసి చైతన్యవంతమైన మానవ సమాజాన్ని నిర్మించటం రాజ్యాంగం యొక్క విధి అన్నారు. ప్రతిభ గల్గి, అన్ని వసతులున్న ఉపాధ్యాయులను, పాఠశాలను ఉపయోగించుకుని భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ టాలెంట్ లిస్టులో ప్రథమ, ద్వితీయ తృతీయ నగదు బహుమతులతో పాటు పుస్తకాలను బహుకరించారు. ప్రథమ బహుమతి పదవ తరగతికి చెందిన ఇంగ్లీష్ మీడియం హరీష్ కుమార్ కు, ద్వితీయ బహుమతి హరి, తృతీయ బహుమతి అన్వపాతిమ, ప్రత్యేక బహుమతులను విగ్నేశ్వర చారి, విన్ని,సనాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే. రామకృష్ణ ఉపాధ్యాయు లు కరుణ, రవి, పాండురంగాచారి వేణు కుమార్ వేదిక సభ్యులు కన్వీనర్ రాయపూడి చిన్ని, దాచేపల్లి స్వామి, బడుగుల సైదులు, ఖాజా, మూర్తి పాల్గొన్నారు.

## ప్రతిభను చాటుకోవాలి



నడిగూడెం, జనవరి 24, ప్రభాతవార్త

:విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలను గుర్తించేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు.శనివారం ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వ్యాసరచన,ఉపన్యాస పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఇష్టంతో చదవాలని కోరారు. విద్యార్థు లు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కాసాని గోపీనాథ్, నిర్వాకులు బీరవల్లి తరుణ్ రెడ్డి,మండవ అనిల్, కొల్లిపాక ప్రేమ్ కుమార్,శ్రీరాముల నవీన్,శ్రీరాముల పవన్, చింతల నరేష్, గురుకుల,కస్తూరిబా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు. పాల్గొన్నారు.

## గుండెపోటుతో డ్రైవర్ మృతి..

నూతనకల్.. జనవరి 24 ప్రభాతవార్త..

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ అబ్దుల్లా (38) గత కొన్ని సంవత్సరాలుగా లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. శనివారం గుండెపోటుతో మృతి చెందారు. మృతునికి భార్య,కుమార్తె, కుమారుడు ఉన్నారు.మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మసీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె జహంగీర్,షకీల్ ప్రభుత్వాన్ని కోరారు.

## సాగర్ సందర్శించిన రిటైర్డ్ హై కోర్ట్ న్యాయమూర్తి

**నాగార్జునసాగర్, ప్రభాతవా జనవరి, 24:**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శనివారం నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి వి. రాజగోపాల్ రెడ్డి తన మిత్రులతో కలసి సందర్శించారు. విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి ని దుమనూరు కోర్ట్ సూపర్డెంట్ శర్మ, ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు బుద్ధవనం చేరుకొని బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించిన తర్వాత బుద్ధ చరితవనం, ధ్యానవనం, స్తూ పవనాలను వీక్షి ంచారు. మహాస్తూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలను తెలిపే లఘు చిత్రాన్ని తిలకించిన అనంతరం ధ్యాన మందిరంలో బుద్ధజ్యోతులను వెలిగించారు. వీరికి బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం బ్రోచర్లను అందజేసి బుద్ధవనం కండువాళతో సత్కరించారు.



అనంతరం వీరు టూరిజం లాంచీలో నాగార్జున కొండను చేరుకొని నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం వివరాలను, నాగార్జునకొండ మ్యూజియం, బుద్ధవనం చారిత్రక విశేషాలను తెలియజేశారు. వీరితోపాటు కోర్టు సిబ్బంది ఖాలిక్,నిరంజన్,శివ తదితరులు ఉన్నారు.

## శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**పెద్దవూర జనవరి 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తుంగతుర్తి శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి కళ్యాణ మహోత్స వం కార్యక్రమాలు నేటి నుంచి జరుగుతాయని తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మెండే ముత్యాలు తెలిపారు. ఈనెల 25వ తేదీన 9 గంటలకు మంగళ తోరణం లు, 26వ తేదీన అగ్నిగుండాలు గణపతి పూజ, స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలంకరణ, మహాన్యాస పూర్వాక రుద్రాభిషేకం, అభిషేక మహోత్స వం, అమ్మవారికి కుంకుమార్చనలు, గణపతి హోమం, గ్రామ బలిహరణ నైవేద్య తీర్థ ప్రసాదములు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ మహోత్స వ కార్యక్రమంలో విజయవంతం చేయాలని కోరారు. 26,27,28 తేదీలలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు మ్యాట్ పై నిర్వహిస్తామని కబడ్డీ ఆర్గనైజర్స్ శివ సాయి యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నక్కల నాగమ్మ మట్టారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సిరసనగండ్ల లక్ష్మి ్మ నరసింహ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుక సైదిరెడ్డి, ఇరుమాది నర్సి రెడ్డి ఇరుమాది శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి వెంకట్రెడ్డి దేవాలయ కమిటీ చెర్మెన్ నడ్డి చిన్న సాంబయ్య, మాజీ సర్పంచ్ గార్లపాటి యాదమ్మ శేఖర్, వార్డు సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రెస్సుల పంపిణీ

**త్రిపురారం,జనవరి 24. ప్రభాతవార్త:.**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్స హించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక పాఠశాలలో సర్పంచ్ బొలిశెట్టి రమేష్ ( రాము) దాతృత్వంతో 36వేల రూపాయల విలువ గల ఇంటి దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనుభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం దాతలు మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం దాత రాము ని అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు 26వేల రూపాయల విలువ చేసే బూట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైలారు శెట్టి సైద య్య, ఉప సర్పంచ్ సుండి మేరమ్మ, పంచాయతీ కార్యదర్శి జల్లా ఉపేందర్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, మడుపు శ్రీను తదితరులున్నారు.

## మున్సిపల్ ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలీ

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 24:**



మున్సి పల్ ఎన్నికల విధుల పట్ల ఆర్వోలు, ఏఆర్వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని హాలియా మున్సి పాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు రాబోయే మున్సి పాలిటీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఆర్వో, ఏఆర్వోలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పాటించాల్సి న విధానాలు, బాధ్యతలు, అవసరమైన సూచనలు, మారదర్శకాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ముచ్చర్ల శ్రీనివాస్, ఆర్వోలు, ఏఆర్వోలు గుండా కృష్ణమూర్తి, ప్రకాష్, దాస వెంకన్న, మధుసూదన్, ప్రసాద్, వెంకట్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పొట్ట కొట్టి కార్పొరేట్లకు జేబులు నింపుతున్న నరేంద్ర మోడీ చట్టాలు

**హాలియా, ప్రభాతవార్త,జనవరి 24:**

నరేంద్ర మోడీ చట్టాలు రైతుల పొట్ట కొట్టి కార్పొరేట్లకు జేబులు నింపుతున్నాయని సిపిఎం పార్టీ అనుమల మండల ప్రధాన కార్యదర్శి ఆవత సైదులు అన్నారు. శనివారం హాలియా సిపిఎం పార్టీ ఆఫీసులో కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఐ ఎం అనుముల మండల కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక చట్టాలు కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు కొడ్ల విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో జయప్రదం చేయాలని, ఈ సమ్మె రాజకీయాలకి అతీతంగా వామపక్ష పార్టీ లు మద్దతు తెలపాలని, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడ్లను అమలు చేయడానికి గత సంవత్స రం నవంబర్ 21 ఇచ్చిన నోటిఫికేషన్ను రద్దు చేయాలని విద్యుత్ సవరణ సవరణ చట్టం 2025 ను రద్దుచేసి, ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క సమ్మెలో రైతు కార్మిక వ్యవసాయ కార్మిక ప్రజా సంఘాలు మరియు ఇతరత్రా ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, పొదిలి వెంకన్న, కారంపూడి ధనమ్మ, రేవెల్లి వెంకటేశం, కోరే రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమయపాలన పాటించాలి

**హాలియా ప్రభాతవార్త జనవరి 24**



ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు సమయపాలన పాటించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు. శనివారం ఆయన మండల తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డుల గది ఉద్యోగుల రిజిస్టర్ పరిశీలించడంతోపాటు పెండింగ్లో ఉన్న భారత దరఖాస్తులు ఎస్ ఐ ఆర్ పనులు పర్యవేక్షణ చేపట్టారు. అనంతరం సెక్షన్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్ పెండింగ్ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు మీసేవ దరఖాస్తుల పురోగతి తదితర విషయాలపై చర్చించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు ఫైళ్ళ పురోగతిపై చర్చించారు. ఆయన వెంట మండల తహసీల్దార్ రఘు ఆర్ ఐ లు నవీన్, నారాయణరెడ్డి ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## టీపీయుఎస్క్యాలెండర్ఆవిష్కరణ

**పెద్దవూర అక్టోబర్ 24 ప్రభాతవార్త**



గత రెండేళ్లుగా పెండింగ్ లో ఉన్నటు వంటి బకాయిలను వెంటనే చెల్లించాలని,, పి ఆర్ సి వెంటనే ప్రకటించాలని టీ పీ యు ఎస్ మండల అధ్యక్షుడు రేపాల అశోక్ కోరారు. శనివారం కేజీబీవీ పాఠశాలలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు డిఏలు పెండింగ్లో ఉండడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పెద్దవూర మండల శాఖ ఆధ్వర్యంలో తపస్సు 2026 క్యాలెండర్ ఆవిష్కరణ జడ్పీహెచ్ఎస్ పెద్దవూర పాఠశాలలో పెద్దవూర ఎంఈఓ,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తరిరాములు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణయ్య, శంకర్, రాములు, శివరాం జతిన్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఇన్చార్జి సరిత, మండల ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసరెడ్డి, మండల కోశాధికారి అలుగుబెల్లి కర్ణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలి

**సిపిఎం నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 24**

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి ప్రజల సిద్ధం కావాలని సిపిఎం పార్టీ పెద్దవూర మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య పిలుపునిచ్చారు నాగార్జున సాగర్ హిలకాలనీ సిపిఎం పార్టీ శాఖ సమావేశ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు చేసి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి అదేవిధంగా ఈ చట్టం యొక్క పేరు మార్చి వ్యవసాయ కార్మికుల జీవితాలను అంధకారం చేసిందని రైతులకు సంబంధించి విత్తన బిల్లును అదే విధంగా విద్యుత్ బిల్లును తీసుకొచ్చి రైతుల నడ్డి విరిచిందనన్నారు కావున కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు ప్రజలు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాల్లో పాల్గొవాలని ఈ చట్టాల విషయంలో బిజెపి పార్టీ వెనక్కు తగ్గే వరకు పోరాటం నిర్వహించాలని అన్నారు స్థానిక నందికొండ మున్సి పాలిటీలో జరిగే ఎలక్షన్లో సిపిఎం పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి ప్రజలను గెలిపించాలని కోరినారు ఈ యొక్క సమావేశం చుక్క రమేష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు మురుగన్ కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సీఎం కప్పు 2026 మండల స్థాయి క్రీడలు ఘనంగా నిర్వహించాలి

**పెద్దవూర, ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయం పెద్దవూర యందు మండల అభివృద్ధి అధికారి సమక్షంలో సన్నాహక సమావేశం మండల విద్యాధికారి మరియు ఫిజికల్ డైరెక్టర్లతో సమావేశ0 నిర్వహించారుసమావేశంలో సీఎం కప్ క్రీడలను ఘనంగా నిర్వహించి మండలంలోని ప్రతి క్రీడాకారుడు పాల్గొనే విధంగా చూడాలని మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి తెలియజేశారు 29వ తారీకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద ఊర యందు మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు మండల స్థాయిలో కబడ్డీ ,ఖో ఖో, వాలీబాల్ ఫుట్బాల్ అథ్లెటిక్స్ యోగ చెస్ కరాటే క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు 29 తారీకు లోపు గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలను కంప్లీట్ చేసుకోవాల్సి ందిగా పంచాయతీ సెక్రటరీలకు తెలియ చేశారుమండలంలోని క్రీడాకారులు ప్రాథమిక స్థాయిలో జిపి లెవెల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ందిగా కోరారు సమావేశంలో మండల విద్యాధికారి తరిరాముజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెలకుర్తి ఫిజికల్ డైరెక్టర్ శోభారాణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర పీడీ శివరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులిచర్ల పిడి మురళి గవర్నమెంట్ ప్రభుత్వ పాఠశాల హిల్ కాలనీ పీడీ అలివేలు మేడం పాల్గొన్నారు

## యూరియా ఆన్లైన్ విధానాన్ని రద్దుచేయాలి



చండూరు,జనవరి24,ప్రభాతవార్త

ఆన్లైన్ యూరియా విధానం రద్దు చేయాలని ,రైతులకు నేరుగా అందించాలని చండూరు మండల రైతు సంఘం కార్యదర్శి బండమీది వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు.శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మధ్యకాలంలో ఫర్టిలైజర్ వికాస్ యోజన ఆఫ్ తీసుకు రావటం వలన రైతులు తమ పంట పొలాలకు యూరియా సకాలంలో వెయ్యటానికి రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గతంలో ఎలాంటి నిబంధన లేకుండా యూరియా రైతులకు నేరుగా ఇచ్చేదని,ప్రస్తుతం ఆన్లైన్ బుకింగ్ వలన రైతులు స్మార్ట్ ఫోన్ లేక,అవగాహన లేకపోవటం వలన స్లాట్ బుక్ చేసే వారితో ఇబ్బంది పడుతున్నారన్నారు. బస్తా బస్తా కు చండూరు,మునుగోడు, నాంపల్లి,మర్రిగూడ,కనగల్,నల్గొండ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు.యూరియా ధర కంటే ఆటో,బస్సు ల కిరాయిలు,రావణ చార్జీలు అధికంగా ఖర్చులు అవుతున్నాయని అన్నారు.సకాలంలో పంటకు యూరియా వెయ్యకుండా ఉంటే పంట దిగుబడి రాక రైతులు నష్టపోయే ప్రమాదంఉన్నదని ఈ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి రైతులకు నేరుగా యూరియాను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చెడుబుద్ధి ఉషయ్య,మందడి వెంకట్రెడ్డి చొప్పరి దశరథ,ఆలేటి జగన్,చీకటిమామిడి యాదయ్య,వెంకన్న,దాసరి యాదయ్య,దాసరి రాంబాబు,బండమీది రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్ను మండలాలవారిగా అమలు చేయాలి

చండూరు,జనవరి24,ప్రభాతవార్త



రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న యూరియా స్లాట్ బుకింగ్ యాప్ను రద్దు చేయాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కళ్ళెం సురేందర్ రెడ్డి కోరారు.స్లాట్ బుకింగ్ జిల్లా వ్యాప్తంగా ఇవ్వడంతో యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సకాలంలో పంటకు యూరియా అందించని ఎడల దిగుబడి కూడా తగ్గుతుందని తెలిపారు.తీరా ఇక్కడికి వచ్చిన తర్వాత సర్వర్ కూడా సరిగా రావడం లేదని,వారికి రవాణా ఖర్చులు,పని దినాలు కూడా చెడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.స్లాట్ విధానం మండలాలవారిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## 14వ జాతీయ మహాసభల జెండా ఆవిష్కరణ



కొండమల్లేపల్లి,జనవరి24,ప్రభాతవార్త:

పోరాటాల పురిటి గడ్డ అయిన తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో ఈనెల 25,26, 27,28 తేదీలలో జరగబోయే ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి తంగిరాల సైదమ్మ పిలుపునిచ్చారు.శనివారం జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు రాణిసున్నా ఇంకా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను రెండవ పౌరురాలుగా చూస్తున్నాయని అన్నారు.పోరాటాల పురిటిగడ్డ అయిన.తెలంగాణ రాష్ట్రంలో ఐద్వా మహాసభలు జరగడం గర్వకారణమని అన్నారు.సమాన పనికి సమాన వేతనం,మహిళలు పనిచేసే చోట భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మహాసభలు హైదరాబాదులో ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరుగుతాయని ఈనెల 25న మేధావులు,ఇంటికో మహిళ,ఊరుకో బండి కదిలి వచ్చి.ఐద్వా భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో .సైదమ్మ,ఫాతిమా,మల్లికా,తిరుమల,లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## మారయ్య మృతి బాధాకరం



ృమర్రిగూడ జనవరి 24ప్రభాతవా

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన మాజీ వాటర్ షెడ్ ఛైర్మెన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొడ్డటి మారయ్య అనారోగ్యంతో మృతి చెందడం తీవ్రంగా బాధాకరమని మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు. మారయ్య మృతి వార్త తెలుసుకున్న సిలివేరు విష్ణు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారయ్య మరణం గ్రామానికి తీరని లోటని, వాటర్ షెడ్ ఛైర్మెన్గా, గ్రామ పెద్దమనిషిగా ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వారి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునుగాల నాగిరెడ్డి, సిలివేరు గిరి, మునుగాల వెంకటరెడ్డి, గోరిగె రమేష్, నడిమింటి రవి, మలగిరెడ్డి కృష్ణారెడ్డి, గొడ్డటి హరినాథ్ యాదవ్, ఎల్గాపల్లి యాదయ్య యాదవ్, గొడ్డటి నర్సింహా యాదవ్, సిలివేరు సైదులు, సిరికొండ వెంకటయ్య, యాదయ్య, గణేష్, గొడ్డటి యాదయ్య యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవగాహన



కొండమల్లేపల్లి,జనవరి24,ప్రభాతవార్త:

ప్రమాదాల నివారణే లక్ష ్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఏఎస్ఐ నజీరుద్దీన్ తెలిపారు.సీఐ నవీన్ కుమార్,ఎస్ఐ అజ్మీర రమేష్ల ఆదేశానుసారం స్థానిక శ్రీక్రాంతి జూనియర్,డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణం విలువ కట్టలేనిదని,ప్రమాదాలకు వల్ల కుటుంబం తీవ్ర ఆగాధంలోకి వెళుతుందని వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలన్నారు.ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం,నిర్లక్ష ్యంగా డ్రైవింగ్ చేయవద్దని,చిన్న తప్పిదం ప్రమాదాలకు దారితీస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసీలు నవీన్ రెడ్డి,తిరుపతయ్య, ప్రిన్సిపాల్ గుంటోజు ఆంజనేయులు, ప్రిన్సిపల్ దుండిగల అశోక్,ఏవో ఎర్ర మాద గోవర్ధన్రెడ పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ రాములు యాదవ్కు పలువురి మద్దతు

చింతపల్లి,జనవరి24,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా ఉపసర్పంచ్ యొక్క చెక్ పవర్ను సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి అగ్రవర్ణ కులాల ఆధిపత్య పోరులో భాగంగా అనాలోచితంగా బీసీ యాదవ బిడ్డ రాములు యాదవ్ని అనగదొక్కాలని కుట్రపూరితమైనటువంటి చర్యచేస్తున్నారని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నేతాళ్ల ఆంజనేయులు యాదవ్ అన్నారు. అతని మీద అక్రమ కేసులు బనాయించి ఉపసర్పంచ్ యొక్క చెక్ పవర్ను చట్ట విరుద్ధంగా రద్దు చేయించారని ఆరోపించారు. శనివారం మల్లారెడ్డిపల్లిలోని రాములు యాదవ్ ఇంటికి ఆంజనేయులు ఆధ్వర్యంలో పలువురు నాయకులు విచ్చేసి మద్దతు తెలిపారు. ఉపసర్పంచ్ రాములు యాదవ్ చెక్ పవర్ను వారం రోజులలో రీకాల్ చెయ్యకపోతే జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తరుపున ఎటువంటి పోరాటం చెయ్యడానికి సిద్ధమని,తరువాత జరిగే పరిణామాలకు కలెక్టర్ పూర్తి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటల జంగయ్యయాదవ్,ఉపాధ్యక్షులు సింహ యాదవ్ ,రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ గంగుల అయిలేష్ యాదవ్,,ఉపాధ్యక్షులు జటంగి నరసయ్య యాదవ్,రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అవిశెట్టి లక్ష్మీ ్మ యాదవ్,రాష్ట్ర కార్యదర్శి జక్కుల రామ్ యాదవ్,యాదవ కుల సంఘం నాయకులు ,వివిధ గ్రామాల బీసీ యాదవ సర్పంచ్లు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం

మర్రిగూడ:జనవరి 24 ప్రభాతవా



మ్మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య, సంరక్షణ, సామాజిక అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలను ప్రేమతో పెంచి, చదివించి, సమాజంలో గౌరవంగా ఎదగనివ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం"ఆడపిల్ల నవ్వితే దేశం వెలుగుతుంది" అనే నినాదాలతో బాలికల్లో చైతన్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. మంజులత, కొండ శ్రీనివాస్, సభవాత్ వెంకట్ కుమార్లతో పాటు విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్తమ్మ మృతి పట్ల సంతాపం



మర్రిగూడ జనవరి 24 ప్రభాతవా

నల్లగొండ జిల్లా మర్రిగూడెం మండలం శివన్నగూడెం గ్రామానికి చెందిన వెంకటయ్య తల్లి సత్తమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు చెరుకు లింగం గౌడ్, శివన్నగూడెం గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి, ఇందుర్తి గ్రామ సర్పంచ్ పదం రవి ఆమె నివాసానికి చేరుకుని సత్తమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి"ప్రజా బాట"



మర్రిగూడ ప్రభాతవా

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి శనివారం గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా ఆధ్వర్యంలో "ప్రజా బాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రజల నుంచి ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. విద్యుత్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఏడీ సాగర్ రెడ్డి, ఏఈ సందీప్, మాజీ ఎంపీపీ పాముల యాదయ్య, ఫోర్మెన్ రవికుమార్, లైన్ ఇన్స్పెక్టర్ రవీందర్, లైన్మెన్ వెంకన్న, వార్డు మెంబర్లు లపంగి మహేందర్, కొత్త లింగస్వామి పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన లొంకయ్య, భీమనగోని యాదయ్య, పగిళ్ల శంకర్, అయితగోని రాములు, కొత్త శంకర్, బేత వెంకటేష్ తదితర గ్రామ ప్రజలు పాల్గొని తమ సమస్యలను వివరించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు.

## ఆడపిల్ల దేశానికి గర్వకారణం



నకిరేకల్ .ప్రభాతవార్త .జనవరి 24

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నకిరేకల్ డివిజన్ కమిటీ శనివారం రోజు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవం జనవిజ్ఞాన వేదిక కోకిల సమన్వయంతో నిర్వహించబడింది. ప్రధానమంత్రిగా ఒక మహిళ (ఇందిరాగాంధీ) మెదటిసారిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు. ఈ దినోత్సవాన్ని భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. "బాలికా హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రత, సంక్షేమం దేశ భవిష్యత్తు " అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు కు వక్త గా జె వి వి రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్ బాలికలపై కొనసాగుతున్న వివక్ష, భ్రూణహత్యలు, తగ్గుతున్న లింగ నిష్పత్తి, బాల్యవివా హాలు, చదువు మధ్యలో నిలిపివేయడం వంటి సామాజిక సమస్యలపై చర్చించారు. లింగ వివక్ష లేని సమాన సమాజ నిర్మాణానికి దోహదపడటం అనే ఉద్దేశంతో నిర్వహించిన డ్రాయింగ్ వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీ భవ్య బహుమతులు అందించారు ఎదిగే ఆడపిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు ఈ కార్యక్రమనికి కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి ,సమత విభాగం బాధ్యులు అరుణ, .శాలిని, సంధ్య, నూర్జహాన్, జి. భద్రయ్య, వంటెపాక నగేష్,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఆహార పరిరక్షణ పర్యవేక్షణ తనిఖీలు



నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి24

చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలో, ఆహార పరిరక్షణ శాఖ అధికారులుభక్తులకు నాణ్యమైన, పరిశుభ్రమైన అన్నప్రసాదం అందే విధంగా ఆహార పరిరక్షణ పర్యవేక్షణ తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఆలయ ఈవో,ఆలయ సిబ్బందితో కలిసి ఆహార పరిరక్షణ శాఖ అధికారులు ఆలయ ప్రసాదం తయారీ కేంద్రాన్ని సమగ్రంగా తనిఖీ చేశారు. ప్రసాదం తయారీకి సంబంధించిన ముడి పదార్థాల స్వీకరణ, నిల్వ విధానాలు, త యారీ ప్రక్రియలు, పరికరాల శుభ్రత, నీటి వినియోగం, వ్యర్థాల నిర్వహణ, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత తదితర అన్ని అంశాలను సవివరంగా పరిశీలించారు. భక్తులకు అందిస్తున్న లడ్డూ మరియు పులిహోరలను బ్యాచ్ వారీగా తనిఖీ చేయడం జరిగింది. ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ మొబైల్ ప్రయోగశాల ద్వారా తక్షణ స్పాట్ పరీక్షలు చేపట్టారు. ఆహార భద్రత మరియు పరిశుభ్రతను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన పరిశీలనలు , సవరణ చర్యలను చేపట్టాలని ఆలయ ఈవోకు సూచనలు జారీ చేశారు. ఆలయ పరిసరాలలో ఉన్న తినుబండారాలు విక్రయించే వ్యాపారులను కూడా తనిఖీ చేసి, ఆహార భద్రతకు సంబంధించిన సూచనలు అందజేశారు. కొన్ని ఆహార పదార్థాల నమూనాలను సేకరించి, ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ద్వారా స్పాట్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, మరింత పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా నాసిరకమైన, కల్తీకి లోనయ్యే అవకాశం ఉన్న ఆహార పదార్థాలను విక్రయించకుండా, నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహార పదార్థాలను మాత్రమే విక్రయించాలని వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పరిశుభ్రమైన మరియు సురక్షితమైన ఆహారం మరియు అన్నప్రసాదం అందే విధంగా ఆహార పరిరక్షణ శాఖ ఈ పర్యవేక్షణ తనిఖీలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల కాలమంతా ఆహార నాణ్యతపై కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆలయ పరిసర ప్రాంగణంలో విక్రయ దారులు నిషేధిత పదార్థాలను, మరియు హానికరమైనటువంటి రసాయనాలతో కూడిన ఆహార పదార్థాలను విక్రయించవద్దని, గుట్కా పొగాకు లాంటివి నమిలి ఆలయ పరిసర ప్రాంతాలను అపరిశుభ్రం చేయకూడదని ఒకవేళ ఇలాంటి నిబంధనలను ఉల్లంఘించిన ఎడల ఆహార పరిరక్షణ ప్రమాణాల చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారని ఉమ్మడి జిల్లా జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి హెచ్చరించడం జరిగింది.

## రజక వృత్తిదారుల క్యాలెండర్ ఆవిష్కరణ



చిట్యాల, జనవరి 24, ప్రభాతవార్త

స్థానిక కనకదుర్గ సెంటర్ లో రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ను వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య లు ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షులు రుద్రారపు పెద్దులు మాట్లాడుతూ ప్రభుత్వం రజకులను గుర్తించి ఏబిసిడి వర్గీకరణ చేసి రాజకీయ అవకాశాలు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలలో వార్డ్ కౌన్సిలర్లుగా చైర్మన్ గా అన్ని రాజకీయ పార్టీలు అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రజక సంఘం పట్టణ కమిటీ అధ్యక్షులు అక్కనిపెల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, అమరోజు రాములు, వెలిమినేడు అంజయ్య, నామనంది అంజయ్య, అయితరాజు సైదులు, శంకర్, సైదులు, బండ గోని వెంకట్, రాములు తదితరులు ఉన్నారు.

## గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలి :

చిట్యాల, జనవరి 24, ప్రభాతవార్త

మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త నాయకుడు పని చేయాలని నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని పలు వార్డులలోని ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, కష్టపడి పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, ఎద్దులపూరి కృష్ణ, పాటి మాధవరెడ్డి, బొబ్బల రాంరెడ్డి, బెల్లి సత్తయ్య తదితరులు ఉన్నారు.

## పోలీస్ అధికారులను సన్మానించిన టి ఈ ఎం జె యు

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 24

టి ఈ ఎం జె యు నియోజకవర్గ కార్యదర్శి బండారు చంద్రశేఖర్ నార్కెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సై పందిరి విష్ణుమూర్తిని ఘనంగా సన్మానించి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. చెరువుగట్టు బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న వారిని సన్మానించి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె హెచ్ 143 జిల్లా కార్యదర్శి చిరబోయిన మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## వ్యాపారస్తులకు రక్షణ కల్పించాలి

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 24



వ్యాపారాలు కిరాణా వ్యాపారాలు అని వ్యాపారాలు చేస్తున్న ఆర్యవైశ్యుల కు ఎవరితో హాని జరగకుండా రక్షణ కల్పించాలని నార్కట్పల్లి మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బిళ్ళ కంటి శ్రీకాంత్, పట్టణాధ్యక్షుడు పసునూరి శ్రీనివాసులు నార్కట్పల్లి నూతనంగా వచ్చిన ఎస్ఐకి శాలువాలతో సన్మానించి, తన చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పందిరి విష్ణుమూర్తి మాట్లాడుతూ 24/7 సర్వీసెస్ ఇస్తానని, ఎలాంటి ఆపదలు వచ్చినా, ఎవరైనా బెదిరింపు చర్యలకు పాల్పడినా తనకు నిర్భయంగా ఫోన్ చేసి చెప్పాలని, వెంటనే చట్టరీత్యా రక్షణ కల్పిస్తామని అన్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు.




## 12వ వార్డులో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు పరిశీలించిచైర్ పర్సన్



నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 24

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో 12 వ వార్డు నందు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో 12వ వార్డులో జరగుతున్న సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ. రంజిత్ కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్. కౌన్సిలర్ బానోతు వెంకన్న , పోతుల సునిత రవీందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు

## ఓటరు చైతన్యంతోనే ప్రజాస్వామ్యం బలోపేతం"



నకిరేకల్ .ప్రభాత వార్త. జనవరి 24

నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రోజు కళాశాల రాజనీతి శాస్త్రం విభాగం నిర్వహించిన జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడిన ప్రధాన చార్యులు రాజ్యవ్యవస్థల్లో ప్రజాస్వామ్య మే అత్యంత శ్రేయస్కరమైందని, ప్రజాస్వామ్య ప్రతిష్ఠ ఓటర్ల అవగాహన చైతన్యం మీదనే ఆధారపడి ఉంటుందని, ఓటరు బాధ్యతాయుతంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని, ప్రలోభాలకు గురైతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు.. జనాభాలో అరవై శాతం మంది యువత ఉండటం దేశానికి ఎంతో స్ఫూర్తివంతమైన విషయమని, అభివృద్ధికి బాటలువేసే ప్రతినిధులు ఎన్నికైనపుడే, నిష్కలంక వ్యక్తులకు ఓటువేయడం ద్వారానే ఓటుకు గౌరవం పెరుగుతుందని, విద్యార్థు లు తమ తమ గ్రామాల్లో ఓటు హక్కును గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. సీనియర్ అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, హరిత ఎన్నికల రాజకీయాలు ఓటరు చైతన్యంపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.కార్యక్రమానికి రాజనీతిశాస్త్ర విభాగం అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి అనుసంధాన కర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శంకర్, రవీందర్, నర్సింహాచారి, శివశంకర్, ఉపేందర్, సుభాషిణి, కార్యాలయ సిబ్బంది వెంకన్న,కార్తీక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థు లతో ఓటరు ప్రతిజ్ఞ చేయించి,ఓటర్ల చైతన్యంఖి పై వక్తృత్వం, పాటల పోటీ నిర్వహించారు.

## కమిషనర్ కు సమ్మె నోటీసు అందచేత

చిట్యాల, జనవరి 24, ప్రభాతవార్త

పని చేసే కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని కోరుతూ ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్తంగా జరిపే కార్మిక సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కు శనివారం నాడు ఆయన మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు జన్నపాల జ్యోతి, మేడి శోభ, నాయకులు జడల నర్సింహా, బాకీ అండాలు,రుద్రవరం అండాలు, మీసాల కిషన్,యమున, ధనలక్ష్మి, నరేష్, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ పై అవగాహన మరియు సాంస్కృతిక కార్యక్రమాలు

**కనగల్ మండలం జనవరి 24, ప్రభాతవార్త:**

కనగల్ మండలం దోరేపల్లి గ్రామంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్) ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1 మరియు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 6 ఆధ్వర్యంలో గ్రామ యువతకు మరియు గ్రామ ప్రజలకు సామాజిక అవగాహన, చైతన్యం కల్పించే లక్ష ్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో సామాజిక మార్పుకు దోహదపడేలా ఉద్దేశించబడింది. ఈకార్యక్రమంలో భాగంగా సమాజంలో ఉన్న అనేక సమస్యలను ప్రజలకు చేరువ చేసే విధంగా సామాజిక అంశాలపై ఆధారపడి రూపొందించిన స్కిట్స్, పాటలు, నృత్యాలను ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు గ్రామ ప్రజలను ఆకట్టు కోవడమే కాకుండా, ఆలోచనాత్మకంగా మార్పు వైపు దారితీసే సందేశాలను అందించాయి.అదేవిధంగా జనవిజ్ఞాన వేదిక కళాకారులు మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజల్లో నాటే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మూఢాచారాలు, అపనమ్మకాలు సమాజ అభివృద్ధికి ఎలా అడ్డంకిగా మారుతున్నాయో స్పష్టంగా వివరించారు. .గ్రామ సర్పంచ్ బక్క ఎల్లమ్మ మాట్లాడుతూ.. గ్రామంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు నర్సింగ్ కోటయ్య, శివరాణి, జాజుల దినేష్, డా. అంకుష్, గోవర్ధన గిరి, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే లక్ష ్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో మంచి స్పందనను పొందుతూ విజయవంతంగా ముగిసింది. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి, యువతలో సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని పాల్గొన్నవారు

## 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎరుకలకు కేటాయించాలి

**నల్గొండ టౌన్ జనవరి 24, ప్రభాతవార్త:**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో 9వ డివిజన్ కార్పొరేటర్ ఎస్టికి రిజర్వు అయినందున స్థానికుడు అయిన రుద్రాక్షి రాజుకు కాంగ్రెస్ పార్టీ నుంచి అవకాశం కల్పించాలని పలువురు ఎరుకల సంఘం నేతలు కోరారు. ఈ మేరకు శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మరియు మాజీ కౌన్సిలర్ తో పాటు స్థానిక 9వర్డుకు చెందిన ఓటర్లందరూ కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 9వ డివిజన్ లో ఎరుకల కులస్తులు ఎక్కువగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీ నుంచి స్థానికులకే టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య,మాజీ కౌన్సిలర్ రుద్రాక్ష వెంకన్న, అభ్యర్థి రుద్రాక్ష రాజు, దేవరాయ శీను, వల్లభాయ్ శివ, రుద్రాక్ష నవీన్, రుద్రాక్ష సైదులు,వార్డుకు సంబంధించిన 100 మంది మహిళలు,తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య జీవన విధానమే ప్రకృతి వైద్యం

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరసింహారావు**

**నల్గొండ టౌన్ జనవరి 24, ప్రభాతవార్త**



ఆరోగ్య జీవన విధానమే ప్రకృతి వైద్యమని నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరసింహారావు నేత అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆయుష్ శాఖ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నేచర్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ జీవన అలవాట్లను పెంపొందించడమే కాక నిత్య యోగ సాధన వ్యాయామం అలవాటు చేసుకోవడం ద్వారా ఆనందంగా ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. యోగా ప్రాణాయామాల ద్వారా శారీరక మానసిక దృఢత్వం మెరుగవుతుందని, మసాజ్ థెరఫీ ద్వారా శరీరానికి రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుందని అన్నారు. ప్రతిరోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఒత్తిడి, రక్తపోటు, ఉబకాయం, షుగర్, వంటి జీవనశైలి వ్యాధులను నిర్మూలించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ నగేష్, ఆయుష్ శాఖ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుహాసిని, ఆర్ఎంవోలు రజిని,కిరణ్, తులసి, మహేష్, స్వప్న, ఎన్ఆర్హెచ్ఎం డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్లు యశస్విని, రుచిత హౌస్ సర్జన్లు, డిపిఎంలు కేతన్, కళ్యాణ్, సిబ్బంది చంద్రయ్య, విజయలక్షి ్మ, మెర్సి, యోగా ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**పెద్ద అడిశర్ల పల్లి, 24జనవరి ప్రభాతవార్త:**



యువత అన్ని రంగాల్లో రాణించాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం పీపే పల్లి మండలం మేడారం గ్రామంలో లక్షీ ్మ నర్సింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని ఆయన అన్నారు. క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని క్రీడాకారులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యల్గూరి వల్లపు రెడ్డి గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్ష లు బొడ్డుపల్లి మహేందర్, సీనియర్ నాయకులు మాధ సుధాకర్ గౌడ్, ఎర్ర యాదగిరి,గోలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత..

**..శ్రీ లక్షి ్మ నర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**పెద్ద అడిశర్లపల్లి, 24 జనవరి ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ శ్రీ లక్షి ్మ నర్సింహ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం పీఏపల్లి మండలం మేడారం గ్రామంలో శ్రీ లక్షి ్మ నర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారినీ ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యల్గూరి వల్లపు రెడ్డి, గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్ష లు బొడ్డుపల్లి మహేందర్, సీనియర్ నాయకులు మాధ సుధాకర్ గౌడ్, ఎర్ర యాదగిరి,గోలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజి యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు ఎన్జీ కళాశాల ఇద్దరు విద్యార్థులు ఎంపిక



**నల్గొండ టౌన్ జనవరి 24, ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నిర్వహించిన అంతర్ కళాశాల క్రీడా పోటీలలో నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ బహుమతిని పొందడం జరిగింది. అంతేకాకుండా మహాత్మా గాంధీ యూనివర్సిటీ క్రికెట్ జట్టులో నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థులైన ఎం మహేష్, బిఎస్సి (బిజెడ్సి), నవీన్ కుమార్ బీఎస్సీ (ఎంపీసీఎస్) విద్యార్థులకు ఇద్దరికి స్థానం లభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ యూనివర్సిటీ క్రికెట్ జట్టు త్వరలో జరగబోయే సౌత్ జోన్ పోటీలలో భాగంగా మైసూరు పట్టణంలో జరిగే క్రికెట్ పోటీలలో వీరు పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, ఇన్చార్జి ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అదే మల్లేశం, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ డి మునిస్వామి, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ అబ్రహం, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

## సేంద్రియా వ్యవసాయం.. సమాజానికి సాయం.



**.!నల్గొండ రూరల్ జనవరి 24, ప్రభాతవార్త:**

నల్గొండ మండలం కంచనపల్లి గ్రామంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్గొండ ఎన్ఎస్ఎస్ యూనిట్4 ఆధ్వర్యంలో ప్రారంభమైన శీతకాల ప్రత్యేక శిబిరంలో బాగాంగా శనివారం రోజున గ్రామంలో సేంద్రియా వ్యవసాయం పైన స్లోగన్స్(సేంద్రియా వ్యవసాయాన్ని ప్రోత్సాహించుదాం మన జీవన ప్రమాణ స్థాయిని పెంచుకుందాం, సేంద్రియా ఎరువులను వాడుదాంనేలమ్మ తల్లిని రక్షి ంచుకుందాం, సేంద్రియా సాగు ఆరోగ్యానికి బాగు) చెప్పుతూ అవగాహనా ర్యాలీ చేయటం జరిగింది. గురించి మరిన్ని విషయాలను తెలుసుకునేందుకు డాక్టర్ వెల్లండి శ్రీధర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.. సేంద్రియా ఎరువులు వాడటం ద్వారా నాణ్యమైన పంట చేతి కొస్తుందని, తద్వారా మనము ఎటువంటి వ్యాదుల బారిన పడకుండా సురక్షి తంగా ఉండవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ మరియు కంచనపల్లి పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు రామకృష్ణ పాల్గొన్నారు. తదనంతరం వాలంటీర్స్ శ్రమదానం చేసారు.

## పద్మశాలి సంఘం నాయకులకు సన్మానం

**..పెద్ద అడిశర్లపల్లి,24జనవరి ప్రభాతవార్త**

:పీఏపల్లి మండల పద్మశాలి సంఘం మండల అధ్యక్షునిగా ఇటీవల నూతనంగా నియమితులైన జెల్లా వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పీఏపల్లి 9వ వార్డు సభ్యునిగా ఎన్నికైన గంజి సైదులులను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ ఆదేశాల మేరకు, పీఏపల్లి మండల గౌరవ అధ్యక్షుడు గండూరి మార్కండయ్య ఆధ్వర్యంలో పీఏపల్లిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురికి శాలువాలు కప్పి మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలంలోని పద్మశాలి సంఘం అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటు పడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంజి సత్యనారాయణ, కోశాధికారి పున్న విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అత్యుత్తమ ఫలితాల దిశగా అడుగులు

**ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్న జిల్లావిద్యాశాపదవ తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం సమిష్టి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాకు మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష  ్యంతో జిల్లా విద్యాశాఖ సమగ్ర కార్యాచరణను అమల ంచేస్తోంది. ఉప ాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తుండగా, జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని నేరుగా పర్యవేక్షి  స్తున్నారు. 1200 మంది వెనుకబడిన విద్యార్థుల గుర్తింపుజిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల విద్యా స్థాయిని సమీక్షి  ంచినవిద్యాశాఖ, విద్యాభ్యాసంలో వెనుకబడిన 1200 మంది విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించింది. వీరికి బేసిక్ కాన్సెప్ట్‌లు అర్థమయ్యేలా రిమిడియల్ టీచింగ్ నిర్వహిస్తున్నారు. జిల్లాలో 9487 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఇందులో 4640 బాలుర, 4847 బాలికలు ఉన్నారు.

**విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్.**

.జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా వెనుక పడ్డ విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వీరికిమోడల్ పేపర్లు, డైలీ టెస్టులు, టైమ్ మేనేజ్‌మెంట్ టిప్రెస్ మేనేజ్‌మెంట్ కౌన్సెలింగ్అందిస్తున్నారు.

**పరీక్షల షెడ్యూల్..**

.ఈ ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, జిల్లాకు గౌరవం తీసుకొచ్చే ఫలితాలు సాధించడమే మా లక్ష  ్యం. ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఈసారి తప్పకుండా మెరుగైన ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యం

బీబీనగర్, జనవరి 24 ప్రభాతవార్త:

విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికోసం ప్రతి సంవత్సరం సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ కె.వి మధుసూదన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచన పరిశీలన ఆచరణ మా విద్యా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఏఐ రాజ్యమేలుతున్న నేటి తరుణంలో విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికత పట్ల అవగాహన కల్పించేందుకు ఈనెల 25 26 తేదీల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ ఏడాది నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ లో కాలుష్య నివారణ, పునరుత్పాదక శక్తి వనరులు, వ్యవసాయంలో సాంకేతికత, నీటి సంరక్షణ, జీవశాస్త్రం, ఆరోగ్యం మెడికల్ ఎక్స్పో ఆపరేషన్ విజయ్, ఆపరేషన్ సింధూర్ లాంటి విషయాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం కొరకు విద్యార్థుల ద్వారా ప్రాజెక్టులు ప్రదర్శించనున్నట్లు తెలిపారు..



వ్యవసాయం, ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు తాను కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎవరి ఆరోగ్యాన్ని వారే ప్రేమించాలని తద్వారా మనిషి సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితాలు కొనసాగిస్తారని చెప్పారు. సామాజిక బాధ్యతలో భాగంగా సైన్స్ ఫెయిర్, ఉచిత మెగా కంటే పరీక్షా శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

బీబీనగర్, జనవరి 24 ప్రభాతవార్త:



బాలికల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్ తెలిపారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల పరిధిలో శనివారం ఈసీసీఇ డే, జాతీయ బాలికల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలికల కోసం ఇందిరమ్మ అమృతం పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రతి నెల చివరి శనివారం రోజు ఈసీసీఈ కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు అంగన్వాడీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు కడెం ఉమాదేవి, అంగన్వాడి టీచర్లు ఏ శోభారాణి, రహీమున్నీసా బేగం, అంగన్వాడి ఆయా పద్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు. మండలంలోని జైనపల్లి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కిర్త హేమలత గణేష్ ముదిరాజ్

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అడ్డగూడూరు, జనవరి 24, ప్రభాతవార్త:



అడ్డగూడూరు మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన కాటా జోజప్ప (బస్ క్లీనర్) ఈ నెల 19న అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన అదే గ్రామంలోని సెయింట్ విన్సెంట్ పల్లోటి హైస్కూల్లో బస్ క్లీనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన జోజప్ప మృతి పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో రూ.13,వేలను సేకరించి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

బీబీనగర్, జనవరి 24 ప్రభాతవార్త:



మండలంలోని జైనపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు యూనిఫాములను సర్పంచ్ నక్కిర్త హేమలత గణేష్ ముదిరాజ్ అందజేశారు. శనివారం అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నెలలు నిండిన విద్యార్థులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషకా హార లోపాలను నివారించడానికి మంచి పౌష్టికాహారాన్ని అందిస్తుందని బాలికలు గర్భిణీలు తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత గణేష్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొరిగాడి చంద్రమోళి గౌడ్, అంగన్వాడి టీచర్ విశాల తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో భాగ్యలక్ష్మి  ్మ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నవ్య శృతి అరవింద్ చిన్నారులకు యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# అదనపు కలెక్టర్ కు అభినందనలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానిక సంస్థల, రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రావుకు కేంద్ర ప్రభుత్వం ఐఎఎస్ హోదాను ఖరారు చేయడంతో జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా శనివారం రోజున జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) జయమ్మ , తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు, జిల్లా కోశాధికారి సంపూర్ణ తమ సిబ్బందితో కలిసి భాస్కర్ రావు ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భాస్కర్ రావు కు ఐఎఎస్ హోదా సాధించడం జిల్లా రెవెన్యూ పరిపాలనకు గర్వకారణమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.




# శ్రీ భక్త మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు పాల్గొనాలి

రామన్నపేట, జనవరి 24 ప్రభాతవార్త

మండలంలోని జనంపల్లి గ్రామంలో కొలువైయున్న శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం 21 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సంగిశెట్టి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం సుప్రభాతం, ధ్వజారోహణం, గణపతి పూజ, రుద్రాభిషేకం, అనంతరం శ్రీశ్రీశ్రీ భావన రుషి బద్రావతి కళ్యాణ మహోత్సవం జరగనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ, అనంతరం అన్నప్రాస ప్రసాద కార్యక్రమం జరగనున్నట్లు ఆయన తెలిపారు రాత్రి సమయంలో సప్పాభారతి, భాగవతారిని ఏలూరు వారిచే పార్వతి కళ్యాణం హరికథ గానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రమేష్ కోరారు

# అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ ధనలక్ష్మి



ఆత్మకూర్ ఎం జనవరి 24 ప్రభాత వార్త.

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి రెండు సంవత్సరాలు చేపట్టిన రోడ్డు ఇంతవరకు పూర్తి చేయకపోవడంతో నిలిపివేసిన పనులను సర్పంచ్ బిసు ధనలక్ష్మి  ్మ చొరవ తీసుకొని రోడ్డుకి ఇరువైపులా పనులని ఆమె ప్రారంభించారు శనివారం నాడు కాంటాక్టను సంప్రదించి పనిచేయకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు వెంటనే స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉండడంతో వాహనాలు ఒకరికొకరు తాగడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా కాంట్రాక్టర్స్ స్పందించి త్వరలో పని పూర్తి చేయకపోతే ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉందని అన్నారు వెంటనే స్పందించి పూర్తి చేస్తామని కాంటాక్ట్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, మాజీ జెడ్పిటిసి పి పూర్ణచంద్రరాజు, నాయకులు కోరభిక్షపతి, రచ్చ గోవర్ధన్, ఎలిమినేట్ ఎలేందర్, నాతి బిక్షపతి, నాతి మల్లికార్జున్, మజ్జిగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# రగ్బీ లో ప్రతిభను చాటిన వెల్లంకి పాఠశాల విద్యార్థినిలు




రామన్నపేట, జనవరి 24 ప్రభాతవార్త

ఈనెల 22 నుండి 23 వరకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో వెల్లంకి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో ఆర్ .మహేశ్వరి, ఏ .అలేఖ్య, ఎన్. భార్గవి, ఎం. నాగ సుప్రియ, వి. ఉషశ్రీ, ఎన్. మాన్ శ్రీ,, జి .సహస్ర ఎం .సహస్ర ,ఆర్ నక్షత్ర లు పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సంపాదించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సురేందర్ రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. అనంతరం విజేతలైన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రత్యేక యాప్ ను సద్వినియోగంచేసుకోవాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్.

**మిర్యాలగూడ, జనవరి 25. ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రాంత రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని యూరియా కష్టాలను అధిగమించేందుకు ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. యూరియా పారదర్శక వినియోగం కొరకు నల్గొండ జిల్లాలో ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా కొరకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి కి తీసుకెళ్లగా ఆయన ప్రత్యేకంగా ఈ ప్రాంత రైతుల



ప్రయోజనాల కొరకు ప్రత్యేక యాప్ ను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక యాప్ విడుదల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.




## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత



**మిర్యాలగూడ, జనవరి 24 ప్రభాతవార్త**

విద్య ప్రతి ఒక్కరి ఆయుధమని, ఆయుధం చేతిలో బాలికలు సంపూర్ణ అభివృద్ధి, సాధికారతసాధిస్తారనిమిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ రేఖల మమత అన్నారు. శనివారం జాతీయ బాలిక సాధికారత దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ అర్బన్ ఐసీడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆడపిల్లల రక్షణ, బాల్యవివాహాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి పోటీలోని ప్రతిభ చాటిన బాలికలకు మొదటి బహుమతి దివ్య జ్యోతి, ద్వితీయ బహుమతి శిల్పకు సిడిపిఓ మమత, హెడ్మాస్టర్ కురువనాయక్ లు అందజేశారు.ఆడపిల్లలతో బెలూన్స్ ఎగురవేస్తూ ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించాలంటే ఆడపిల్లలు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.అనంతరం ప్రాజెక్టు పరిధిలోని ఇస్లాంపుర సెక్టార్ నెహ్రూనగర్1అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన (ఇసిసి.డే) కార్యక్రమం క్రింద అంగన్వాడి కేంద్రంలో విద్యను అభ్యసించడం వలన పిల్లలకు మానసిక శారీరక అభివృద్ధి మెరుగు పడుతుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో ఉంటారన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ప్రైవేటు స్కూల్లకు ధీటుగా ప్రీస్కూల్ మెటీరియల్ అందుబాటులో ఉందన్నారు. పిల్లల పోషణ స్థితి మెరుగుపడేందుకు ఒకపూట భోజనం, గుడ్డు, మురుకులు అందిస్తున్నామని, అంగన్వాడి సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె. నాగమణి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, పిఇటి కిరణ్ ప్రవీణ్,అంగన్వాడి టీచర్స్ రషీదా బేగం, పి.కవిత, పి.యాదమ్మ, కె.లక్ష్మీ ్మ, పద్మజా దేవి, షాహిన్ మున్నిసా బేగం, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు బాలింతలు, పెద్దలు పాల్గొన్నారు. అదేవిధంగా ఈదులగూడెం అంగన్వాడీలో బాలిక దినోత్సవం, ఈసీసీ డే నిర్వహించారు. అంగన్వాడి టీచర్స్ బొందు పార్వతి సిహెచ్ రామంజమ్మ,ఎం.లలితమ్మ, జి రజిత, హెల్పర్లు జి.లక్షి ్మ, బి లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో,జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు



**మాడుగులపల్లి, జనవరి 24ప్రభాత వార్త**

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని,మండలంలోని,కుక్కడం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో,పాఠశాల ఎస్ ఓ వసంత కుమారి ఆధ్వర్యంలో అడపిల్లల రక్షణ,చదువుల పట్ల శ్రద్ధాశక్తుల పై,వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించిన అనంతరం, బాల్య వివాహాలపై విద్యార్థినీలకు వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు.కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్వైసర్ లక్షి ్మ,నాగమణి,పాఠశాల ఉపాధ్యాయినిలు, విద్యార్థినీలున్నారు.

## సాగు చేసిన పంటలకే యూరియా బుకింగ్ చేసుకోవాలి

**మాడుగులపల్లి, జనవరి 24ప్రభాతవార్త**

రైతులు, ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా,సాగు చేసిన పంటలకు మాత్రమే యూరియా బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శివరాం అన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రైతులు అధిక యూరియాను పొందాలని తప్పుడు సమాచారం పొందు పర్చినట్లయితే, ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని,కావున రైతులు సాగు చేసిన పంటలకు మాత్రమే యూరియా బుకింగ్ చేసుకోవాలని,ఇకపై రైతుల సౌకర్యార్థం,యూరియాను మిర్యాలగూడ ప్రాంత వాసులకు నియోజకవర్గం వారిగా ప్రత్యేక యాప్ ద్వారా అందించడం జరుగుతుందనీ, ఇది రైతులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని, పత్రికా ప్రకటన లో తెలిపారు.



## అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి



**మిర్యాలగూడ, జనవరి 24 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థలు అన్నారు. శనివారం పట్టణంలోని రెడ్డికాలనీలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ మాజీ మహిళ అధ్యక్షురాలు మంద పద్మతో పాటు వంద మంది మహిళలు బీఆర్ఎస్ నాయకుడు దైద సత్యం ఆధ్వర్యంలో విజయసింహారెడ్డి, నల్లమోతు సిద్ధార్థల సమక్షంలో పార్టీలో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా అబద్ధాలు చెప్పుకుంటూ తిరుగుతున్నారన్నారు.ఫ్లై ఓవర్ వంతెనలు శంకుస్థాపనలు చేసి ఏడాది గడిచినా నేటికి పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మున్సిపాలిటికి మంజూరు చేయించిన రూ.76కోట్లు టెండర్ అయి పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నా ఎక్కడ బీఆర్ఎస్ పార్టీ కు మంచి పేరు వస్తుందోనని ఆ పనులను రద్దు చేయించారని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి (రాంబో), మగ్దుంపాషా, పశ్యా శ్రీనివాస్ రెడ్డి, పునాటి లక్షీ ్మనారాయణ, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్ తోపాటు షోయబ్, దైద వెంకటేష్, కోల రామస్వామి, నేరెళ్ల శివ, పెండెం పద్మావతి, షెహనాజ్ బేగం, కోదాటి రమా, సరస్వతి, జయమ్మ, మొండికత్తి లింగన్న, సత్యనారాయణ, బాలునాయక్, శ్రీకాంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ అర్సీ రాష్ట్ర అధ్యక్షులుగా కడియం రమేష్

**మిర్యాలగూడ, జనవరి 24 ప్రభాతవార్త**



నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ అర్సీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా మిర్యాలగూడకి చెందిన కడియం రమేష్ నియమితులు అయ్యారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన సంఘం అత్యవసర సమావేశంలో జాతీయ చైర్మన్ సంపత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సీ హెచ్ వెంకటేశ్వర్లు తనను నియమిస్తూ ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. మానవ హక్కుల పరిరక్షణకు చిత్తశుద్ధితో సేవలు అందిస్తానన్నారు.

## భక్తుడు పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

### బాధ్యతగా విధులు నిర్వహించిన హోంగార్డు రవిని అభినందించిన భక్తులు....



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

శ్రీ లక్షీ ్మ నరసింహ స్వామి వారి దర్శనార్థ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన శ్రీకాంత్ పోగొట్టుకున్న విలువైన వస్తువులను, సెల్ ఫోన్ ను తిరిగి హోంగార్డు రవి అప్పగించారు. జనగాం జిల్లా గోపిరాజ్ పల్లి మండలం కు చెందిన శ్రీకాంత్ గుండం వద్ద స్నానం చేసే క్రమంలో తన వెంట తెచ్చుకున్న విలువైన వస్తువులు మొబైల్స్ పెట్టి మర్చిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు రవి గమనించి మైక్ అనౌన్స్మెంట్ ద్వారా తన వస్తువులు మొబైల్ ఫోన్ ని శ్రీకాంత్ కి అప్ప జెప్పారు. నిజాయితీ చాటుకున్న హోంగార్డ్ రవిని దర్శనార్థ విచ్చేసిన భక్తులు

## చేనేత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**పోచంపల్లి,జనవరి24, ప్రభాత వార్త:**



చేనేత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్ అన్నారు, మున్సిపల్ కేంద్రంలోని శనివారం రోజున మార్కండేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత లవ కుమార్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నుంచి చేనేత కార్మికులకు పట్ల నిష్పక్షపాతంగా ఉందని చేనేత కార్మికులందరికీ రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం అధ్యక్షులు భారత వాసుదేవ్, కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, టై అండ్ డై అధ్యక్షుడు కర్నాటి బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఈపూరి ముత్యాలు, చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మ హరి, కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్, డైరెక్టర్ గుర్రం హేమలత, నా నాయకులు మంగళపల్లి రాజా రమేష్, గోలి యాదగిరి, వేముల పాండు, సూరపల్లి రమేష్ చింతకింది దామోదర్, వేముల ఆనంద్, గంజి రాందాస్, భారత ధరణిధర్, రుద్ర చందు,పూల దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న ఆర్టీసీ డ్రైవర్




మిర్యాలగూడ, జనవరి 24 ప్రభాతవార్త జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా టీ ఎస్ ఆర్టీసీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మిర్యాలగూడ డిపో కి చెందిన డ్రైవర్ పల్లా నాగేశ్వర్ రావు శనివారం ప్రతిభా పురస్కారంతో పాటు, నగదు పారితోషకాన్ని అందుకున్నారు. గత 27 సంవత్సరాలుగా ఆర్ టీ సీ లో పని చేస్తున్న నాగేశ్వరావు సేవలు గుర్తించి నల్గొండ ఆర్ ఎం జాన్ రెడ్డి, రవాణా శాఖ డిప్యూటీ ఆఫిసర్ వాణి చేతుల మీదుగా ప్రోత్సాహకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రామ్ మోహన్ రెడ్డి, ఏడిఎం భారతి భాయ్ ఉద్యోగ సిబ్బంది అభినందించారు.

## అక్రమంగా తరలిస్తున్న కష్టమ్ మిల్లింగ్ ధాన్యం

### స్వాధీనం చేసుకున్న పౌర సరఫరాల అధికారులు

నేరేడుచర్ల జనవరి 24 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని తిరుమల రైస్ కార్పొరేషన్ నుండి శనివారం కష్టమ్ మిల్లింగ్ ధాన్యాన్ని అక్రమంగా తరలించడానికి ప్రయత్నిస్తుండగా స్థానిక రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులకు సమాచారం ఇవ్వడంతో అడ్డుకొని ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు, తిరుమల రైస్ కార్పొరేషన్ లో ఉన్న





ప్రభుత్వ ధాన్యాన్ని టీజీ 04టి3274 డీసీఎం వాహనంలో గుర్తుతెలియని వ్యక్తులు తరలిస్తుండగా కొంతమంది సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో తహసిల్దార్ సురగి సైదులు మిల్లు వద్దకు చేరుకొని పరిశీలించి పౌరసరఫరాల అధికారులకు సమాచారం ఇవ్వడంతో పౌరసరఫరాల ఆర్ఐ ప్రమోద్ సంఘటన స్థలానికి చేరుకొని ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు, తిరుమల రైస్ కార్పొరేషన్ పై గతంలోనే కేసు నమోదయిందని ప్రస్తుతం మిల్లులో ఉన్న సుమారు 200 క్వింటాళ్ల ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని గరిడేపల్లిలోని సునంద రైస్ మిల్లుకు తరలిస్తున్నట్లు తెలిపారు, ఈ మిల్లులో సీఎంఆర్ ధాన్యం ఎంత నిల్వ ఉందో రికార్డు అందుబాటులో లేదని ప్రస్తుతం ఉన్న ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని తరలించినట్లు పేర్కొన్నారు, ఈ మిల్లులో సిఎంఆర్ ధాన్యం సేకరించినది ఎంత, ప్రస్తుతం ఎంత నిల్వ ఉంది ఇప్పటివరకు అక్రమంగా తరలించిన దాన్యం ఎంత దీనిపై రెవెన్యూ పౌరసరఫరాల అధికారులు విచారించి తగు చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నేరేడుచర్ల జనవరి 24 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పత్తెపురం గ్రామంనీ ప్రాధమిక పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా చిన్నారులకు అరే శ్రీకాంత్ సౌజన్యం తో స్కూల్ బ్యాగులను బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు



రాపోలు నవీన్ కుమార్, ఎంపీఓ నాగరాజు సర్పంచ్ కొనుగంటి సుజితా రెడ్డి లు అందజేశారు ఈ సందర్భంగా రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్ల ఒక కుటుంబానికి ప్రేరణ, సమాజానికి శక్తి, దేశానికి ఆశయదీపం ఆడబిడ్డల ప్రతిభను, సామర్థ్యాన్ని గౌరవిస్తూ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని బాలికల అభివృద్ధి దేశ ప్రగతని ప్రతీ ఆడపిల్ల కలలు నిజమయ్యే సమాజాన్ని నిర్మిచాలని అన్నారు ఈ కార్యక్రమం లో యువజన నాయకులు పెరుమాళ్ళ సతీష్ కుమార్ సామాజిక కార్యకర్త తకెళ్ళ నాగార్జున జింకల భాస్కర్ షేక్ నాగుల్ మీరా మాజీ సర్పంచ్ మచ్చ పాపులు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దొండపాటి జ్యోతి తేజస్విని అంగన్వాడీ టీచర్ చింతకుంట్ల సుమతి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సుధర్శనయాగ మహోత్సవం

మేళ్ళచెరువు జనవరి 24 ప్రభాతవార్త:

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సంధర్భముగా సుధర్శన యాగమహోత్సవ కార్యక్రమాలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, విశేషఅర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఓటు ప్రజాస్వామ్యానికి పునాది

హుజూర్ నగర్ టౌన్, జనవరి 24, ప్రభాతవార్త :

హుజూర్నగర్ స్థానిక ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ముఖ్యమైనది అని ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ బాలిక దినోత్సవం



అలాగే జాతీయ ఓటర్ల దినోత్సవం (మాక్ పోలింగ్) ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ రాజనీతి శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉంటుందని తెలిపారు. అలాగే బాలికల హక్కులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా,బాల్యవివాహాలు రక్షణ లపై ఆడపిల్లలు అవగాహన చేసుకొని విద్యలో ఉపాధి లో రాణించాలన్నారు. ప్రజాస్వామ్య విజయంలో ఓటరు పాత్రను ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కన్వీనర్, రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు సునంద వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యు ఏసి కో ఆర్డినే టర్ ప్రియాంక, ఎగ్జామి నేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ నగేష్ అధ్యా పక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## దేశం అభివృద్ధికోసం ప్రతి మహిళ విద్యావంతురాలై ఉండాలి

మేళ్ళచెరువు జనవరి 24 ప్రభాతవార్త:

మండలములోని రేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాలను జువారి సిమెంట్స్ సౌజన్యంతో వారు ఏర్పాటుచేసిన కళాజాతర బృంధంచేత బాలికల విద్య ఆవశ్యకత మరియు మహిళ సాధికారతపై కళాజాత కార్యక్రమాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సంధర్భముగా ప్రధానోపాద్యాయురాలు షేక్ ఫాతిమాబేగం మాట్లాడుతూ దేశం అభివృద్ధికోసం ప్రతి మహిళ విద్యావంతురాలై ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంట్లో తల్లి విద్యావంతురాలైతే సంతానం అంతా విద్యారంగంలో ముందుంటారని దీనివల్ల కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధిలో అగ్రగామిగా ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమాలలో జువారి సీనియర్ మేనేజర్ యుగంధర్పిళ్ళై, గ్రామకార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, ఉపాద్యాయులు కోటా నర్సింహారావు, నన్నపనేని శ్రీరంగరాజు, చావా రామలింగేశ్వర రావు, సోమవరపు శ్రీనివాసరావు, దేవిశ్యామియల్ సబిత, భూక్యా రవి, చక్కెర నాగవాసిని తో పాటు గ్రామపెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాబృంధం సభ్యులు పాల్గొన్నారు.







## బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

గరిడేపల్లి, జనవరి 24, ప్రభాతవార్త :

నేటి ఆధునిక సమాజంలో బాలికలు అని రంగాల్లో ముందుండాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు మేకల నాగేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని వెలిగంట గ్రామంలో 14 అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ప్రచారం తో పాటు బాలికల దినోత్సవం సందర్భంగా శనివారం బాలిక




సాధికారికత, సమాజంలో ప్రభుత్వాల కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు కలలు కనాలి వాటిని సాధించాలి అనే నినాదంతో ప్రతి బాలిక ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకెళ్లి సమాజానికి ఉపయోగపడాలని కోరారు. బాలికలు సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని ఆయన కోరారు. మొదట జాతీయ మహాసభలు జయప్రదం కావాలంటూ బెలూన్లు ఎగురవేసి మహాసభల కి సంఘీభావనే తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకులు యానాల సుశీల, గ్రామ సర్పంచి చనగాని సాంబయ్య, ఉప సర్పంచ్ యానాల సోమయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు గ్రామాల్లోని ఐద్వా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

గరిడేపల్లి, జనవరి 24, ప్రభాతవార్త :

మండలంలోని కల్మలచెరువు గ్రామంలో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను శనివారం పంపిణీ చేశారు. అనారోగ్య కారణంగా చికిత్స పొందిన బాధితుల కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి 1,85,000 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు బొల్లగాని సైదమ్మ, చిలకమర్రి సరిత, నూకల వెంకటరెడ్డి, మహేశ్వర పు దుర్గయ్య, మీసాల లక్ష్మీ మ్మనారాయణ లకు సంబంధిత చెక్కులను అందజేశారు. బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందుతున్న సహాయం ఎంతోమంది బాధిత కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాం రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల యోహాన్, ఉప సర్పంచ్ కందుకూరి కృష్ణారెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరే కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు అమరవరపు నవీన్, గుణ గంటి వెంకటమ్మ, గొల్ల గాని వెంకన్న, అనంత్ సరిత, యాతం శ్రీకాంత్, అమరవరపు విమలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లగాని సైదులు, నగేష్, అమరవరపు రాము, అమరవరపు నగేష్, ప్రేమ్ కుమార్, నరసింహారావు, రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాములమ్మ, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పడిపోతున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల సిబిల్ స్కోర్..

రాజాపేట, జనవరి 24 ప్రభాతవా

గ్రామపంచాయతీ కార్యదర్శులకు అనవసరంగా అకారణంగా సిబిల్ స్కోర్ పడిపోతూ శిక్షకు గురవుతున్నారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపు విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాక్టర్ ఇఎంఐ చెల్లింపుకు సంబంధించిన చెక్కులు క్లియర్ కాకపోవడంతో సొంత అకౌంటు కు అనుసంధానంగా ఉన్న ట్రాక్టర్ ఇఎంఐ క్లియర్ కాకపోవడంతో సిబిల్ స్కోర్ పడిపోయి అవమానాలకు గురవుతున్నారు. ఈ తరహాలో రాజాపేట మండలం నరసాపురం కొత్తజాల ముల్ల గూడెం గ్రామాల చెక్కులు క్లియర్ కాకపోవడంతో సంబంధిత కార్యదర్శుల సొంత బ్యాంకు సిబిల్ స్కోర్ పడిపోయినట్లు పలువురు తెలిపారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆందోళన చెందడంతో పాటు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈఎంఐ చెల్లింపు విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శుల ఖాతాలకు లింకు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బేగంపేట నుండి భారీగా అక్రమ ఇసుక తరలింపు..

.. రాజాపేట, జనవరి 24 ప్రభాతవా

రాజపేట, జనవరి 24 ప్రభాతవా రాజపేట మండలం బేగంపేట వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా కొనసాగుతూనే ఉంది. శుక్రవారం రాత్రి ఇసుక మాఫియా ముఠాను స్థానికులు గుర్తు రట్టు చేశారు. సోషల్ మీడియాలో సంబంధించిన వీడియోలను పోస్ట్ చేయగా వైరల్ కావడంతో పోలీసులను తప్పు పడుతున్నారు. బేగంపేట గ్రామ సమీపంలోని వాగు నుండి బేగంపేట నాయకులుగా అనుమానిస్తున్న వారు ప్రత్యేక జెసిబి టిప్పర్ ట్రాక్టర్ల సాయంతో ఇసుక దందాను యదేచ్ఛగా దొంగతనంగా కొనసాగిస్తూనే ఉన్నాను. గత కొన్ని రోజుల నుండి జరుగుతున్న ఇసుక మాఫియా శుక్రవారం రాత్రి కొందరు గ్రామస్తులు తమ సెల్ ఫోన్లలో వీడియో చిత్రీకరించి సోషల్ మీడియా లో పోస్ట్ చేయడంతో పాటు అటు రెవెన్యూ పోలీసు అధికారులకు కూడా పంపించారు. సంఘటన స్థలంలో పెద్ద ఇసుక డంపు తో పాటు తిప్పరు జెసిబి ట్రాక్టర్లు ఉన్నాయని వారు చెప్పారు. రెవెన్యూ పోలీసుఅధికారులకు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు చెప్పారు. కాగా పోలీసులు టిప్పర్ వాహనాన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. తహసిల్దార్ వల్లపు ప్రదీప్ ఆదేశాల మేరకు ఆర్ఐ నర్సింలు సంఘటనా స్థలం వద్ద ఉన్న ఇసుక డంపు పంచనామా చేసి సీజ్ చేశారు. భవిష్యత్తు తరాలకు రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక లేకుండా అక్రమ వ్యాపారం చేస్తున్న విషయంపైఅధికారులుకఠినంగావ్యవహరించాలనిడిమాండ్ చేస్తున్నారు.

## జిల్లాలో అన్ని మున్సిపాలిటీల్లో సిపిఎం పోటీ.

ఆలేరు, జనవరి 25, ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా జరిగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అన్ని మున్సిపాలిటీల్లో పోటీ చేయనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహం గీర్ అన్నారు.శనివారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని కాటమయ్య నగర్ లో జరిగిన సిపిఎం పట్టణ జనరల్ బాడీ సమావేశాన్ని వడ్డెమాను బాలరాజు అధ్యక్షత నిర్వహించారు. ఎండి జహంగీర్ మాట్లాడుతూ ఆలేరు, భువనగిరి, యాదగిరిగుట్ట, పోచంపల్లి, మోత్కూరు, చౌటుప్పల్ తదితర జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ప్రజా ప్రతినిధ్యం కల్పించే విధంగా సిపిఎం ఎన్నికల బరిలో నిలుస్తుందని తెలిపారు.లౌకికవాద, వామపక్ష, ప్రజాతంత్ర శక్తులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా మున్సిపల్ ఎన్నికలకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికలంటే కేవలం ధనం, మద్యం చర్చకు రాకుండా,తాగునీరు,డ్రైనేజీ రహదారులు పారిశుద్ధంనివాస సమస్యలువంటి ప్రజల మౌలిక వసతులే ప్రధాన అంశాలుగా ఎన్నికల ప్రచారం సాగాలని ఆయన సూచించారు.భవిష్యత్తులో ఏర్పడే పాలక వర్గాలు ప్రజా సమస్యలను నిజంగా పరిష్కరించాలంటే వామపక్ష భావజాలం కలిగిన ప్రజా ప్రతినిధుల ప్రాతినిధ్యం తప్పనిసరి అని అన్నారు. కులం, మతం, డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటు వేయాలని జిల్లాలోని ఓటర్లకు పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఇప్పటివరకుఇళ్ల స్థలాల కోసం భూమిలేని పేదల కోసం మౌలిక వసతుల కల్పన కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తుచేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ జిల్లాలో బలమైన నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతుం దని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు ఎం.ఏ. ఇక్బాల్, పట్టణ నాయకులు మోరీగాడి రమేష్, ఘనగాని మల్లేష్, మోరీగాడి మహేష్, మోరీగాడి అజయ్, చెన్న రాజేష్, కాసుల నరేష్, మోరీగాడి అశోక్, అంజయ్య, కటకం సుదర్శన్, బర్ల సిద్ధులు, మహిళా నాయకులు మోరీగాడి స్వరూప, అయిలి చంద్రకళ, ఘనగాని భాగ్య, మోరీగాడి భాగ్యలక్ష్మి, మోరీగాడి అనిత, ఐలి అంజమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మేడారం వద్ద మట్టి పనులు



రాజాపేట జనవరి 24 ప్రభాతవార్త

రాజాపేట మండలం బూరుపల్లి గ్రామం సమ్మక్క సారక్క చిన్న మేడారం జాతర అభివృద్ధి పనులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిధులతో గద్దెల ప్రాంగణం నుండి బూరుగుపల్లి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించి రోడ్డు మట్టిని పోసారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో బూరుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జూకంటి చెన్నయ్య, యాకుబ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రేకులపల్లి మహిపాల్ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మాడిశెట్టి శ్రీను సోషల్ మీడియా కన్వీనర్ ఇప్పల రమేష్ సుంకరి రాజకుమార్ కనకుంట్ల వైకుంఠం నా రెడ్డి విజయ కుమార్ రెడ్డి చిట్యాల నరసింహులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు యూనిఫాం పంపిణీ



తుర్కపల్లి ,జనవరి 24 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు యూనిఫామ్ ను సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ పంపిణీ చేశారు. అనంతరం చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగనవాడి విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు ,పౌష్టికాహారం అందిస్తుందని, అందజేసిన దుస్తులు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి వచ్చి మంచిగా చదువుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉదయ్ రెడ్డి, వార్డు సభ్యులు కొడపాక అక్షిత, నారా నాగరాజు, అనిల్, పంచాయతీ కార్యదర్శి ధార మహేందర్ ,అంగన్వాడీ టీచర్ నారా స్వప్న, వనజ , పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

ఆలేరు, జనవరి 24, ప్రభాతవార్త :

ఆలేరు మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కందుల నాగయ్య మరణించడంతో ఆయన కుటుంబానికి పరిదే మల్లయ్య జ్ఞాపకార్థం 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో బండ రాజబాబు శ్రీరాముల రాజు మామిడాల మణికంఠ ఎర్ర మధు జంగిటి నరేష్ గౌడ్ కిరణ్ గౌడ్ సంతు తదితరులు పాల్గొన్నారు

## సోలార్ పెన్సింగ్ తో పంటలకు రక్షణ

తుర్కపల్లి, జనవరి 24 ప్రభాతవార్త

సోలార్ ఫెన్సింగ్ తో పంటలకు రక్షణ కలుగుతుందని పిలుపు సంస్థ వ్యవస్థాపకులు ఎం జనార్ధన్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో అడవి జంతువులు రైతుల పాలిట పెద్ద శాపముల మారిందని ,దాంతో పలు పంటల విధానమే మారిపోయి రైతులంతా వరి పంటకు మారిపోవడంతో ఇతర పంటలన్నీ కనుమరుగయ్యాయని అన్నారు. ప్రధానంగా పంటల రక్షణకై సోలార్ ఫెన్సింగ్ పై ఆసక్తి చూపిన రైతులకు నాబార్డ్ ద్వారా నాలుగు ఐ రేడియోస్, ఆర్డీఎస్ ద్వారా 20, ఏఐడీ ద్వారా 6, మొత్తం 11 గ్రామాల నుండి 30 మంది రైతులకు పై సమస్త నుండి ఆరు లక్షల సహాయం అందించగా రైతులు మూడు లక్షల 20 వేలు భరిస్తున్నారని అన్నారు. రైతులందరికీ సాంకేతిక నిపుణులతో సోలార్ ఫెన్సింగ్ పై అవగాహన కల్పించినట్లు ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పిలుపు సంస్థ చారువతో నిర్వహించడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ సంస్థ ప్రతినిధులు నవీన్, కొండల్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృష్ణ, బుక్ కీపర్లు విజయలక్ష్మి, స్వప్న ,30 మంది రైతులు పాల్గొన్నారు

# యాదగిరి గుట్ట వార్త

## నర్సాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా నీల బాల

రాజాపేట జనవరి 24 ప్రభాతవా

రాజాపేట మండలం నరసాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా నీల బాలయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువలు పూలమాలతో సత్కరించి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభినందించారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పల్లకి సేవ...

రాజపేట జనవరి 24 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మూడు రోజులుగా కొనసాగుతున్న ఉత్సవాలు శుక్రవారం రాత్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమంతో ముగిసాయి. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మూడు రోజుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మొదటి రెండు రోజులు అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవములు, చివరి రోజు శుక్రవారం శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా జరిగాయి. శుక్రవారం రాత్రి స్వామి అమ్మవార్లను ప్రత్యేక పల్లకిలో పూలమాలలతో అలంకరించి ప్రధాన వీధులలో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ భజనలు భక్తి పాటలు, శ్రీ సీతారాములను స్మరిస్తూ చేసిన కీర్తనలతో సాగింది. ఈ కార్యక్రమంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం, ఆలయ అభివృద్ధి సేవా కమిటీ కుటుంబ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మూడు రోజుల కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు పచ్చని తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. రఘునాథపురం గ్రామానికి చెందిన లోక పాండురంగం దేవిక దంపతులు అన్న ప్రసాద వితరణ చేయగా, బత్తుల దాతృత్వంతో, శ్రీ పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఎస్ వి బిల్డర్స్ డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులప్రోత్సహంతో పూజలు కొనసాగాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేసి భాగస్వామ్యమైన భక్తులందరికీ దాతలకు ఆలయ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు

## శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవానికి ఆహ్వానం

రాజాపేట, జనవరి 24 ప్రభాతవార్త



శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక శనివారం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ కు అందజేసి ఘనంగా సన్మానించిన ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1 ఫిబ్రవరి ఆదివారం రోజున [illegible] కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి 20 కుర్చీలు అందజేత

రాజాపేట జనవరి 24 ప్రభాతవా

రాజాపేట మండలం నమిల గ్రామలోని అంగన్వాడి 1 కేంద్రానికి పూర్వ విద్యార్థులు వానరాశి ఇస్సాకు, మోతే లాలు ఇద్దరు 20 కుర్చీలు బహుకరించారు. అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మ ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు చెప్పారు.

# 9వ వార్డులో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**తిరుమలగిరి జనవరి 24 ప్రభాతవార్త.**

తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు మరియు బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి సూచన మేరకు జరగబోయే తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా శనివారం నాడు 9వ వార్డు నందపురంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి విచ్చేసిన తిరుమలగిరి మండల మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, 9వ వార్డు ఇంచార్జీలు దయా యాదవ్, కారుపోతుల అంజయ్య మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ కైవాసం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సంకేపల్లి నరోత్తంరెడ్డి కోటగిరి



నరేశ్, కాశీం, 9వ వార్డు నాయకులు ఎర్ర నర్సయ్య, యాకుబ్ నాయక్, కన్నెబోయిన వెంకన్న. విజయ్, చిర్రబోయిన సోమన్న, కన్నెబోయిన సోమల్లు, కన్నెబోయిన లింగమల్లు, అరవింద్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**నాగారం జనవరి 24 ప్రభాత వార్త వార్త.**

మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ చంద్రబాబు ప్రకటనలో తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించేందుకు మోడల్ స్కూల్ లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు కార్పోరేట్ స్థాయి విద్యకు ధీటుగా మన ఫస్టనర్ మోడల్ స్కూల్ ఫలితాలు ఉన్నాయని అవకాశం ఉన్న ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు డబ్ల్యు డబ్ల్యు డాట్ టీజీ ఎంఎస్ డాట్ తెలంగాణ డాట్ గౌట్ ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఓసి విద్యార్థులకు 200 రూపాయలకు బీసీ ఎస్సీ ఎస్టీ ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు 125 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 9న హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని ఏప్రిల్ 18న స్థానిక మోడల్ స్కూల్లో పరీక్ష కేంద్రం ఉంటుందని తెలిపారు ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని కోరారు.

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**నూతనకల్.. జనవరి 24 ప్రభాతవార్త..**



గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బక్కహేమ్లా తండా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలక మండలి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకవచ్చినట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు, మండల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ ని, స్థానిక పంచాయతీ కార్యదర్శి గడ్డమీది శ్రీనాథ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి,

**తుంగతుర్తి. జనవరి 24. ప్రభాతవార్త.**

ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు శనివారం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడు తూ. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అన్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని కోరారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడుతుందని దిక్కులేని వారు అవుతారని అన్నారు. పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.



## అరైవ్ అలైవ్-2026లో భాగంగా రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ మీటింగ్

**జాజిరెడ్డిగూడెం జనవరి 24(ప్రభాతవార్త**

అరైవ్ అలైవ్-2026 క్యాంపెయిన్‌లో భాగంగా ఎస్ఈఆర్ఎఫ్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం సీఐ, ఏఎంవీఐ సతీష్, ఏపీఎం రాంబాబు పాల్గొని రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి, హెల్మెట్ ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వారు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ

**తిరుమలగిరి జనవరి 24 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శనివారం నాడు ఈరోజు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కల్యాణ లక్ష్మి ్శ షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి ్శ పేదలకు ఒక వరం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వకోటీశ్వరుని చేయడమే లక్ష ్యంగా పనిచేస్తుందన్నారు ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత కరెంటు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం పేదవాడికి రేషన్ కార్డు తో పాటు తినడానికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ కౌన్సిలర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించి తిరుమలగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మున్సిపల్ చైర్మన్గా నిలబెట్టాలని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వై నరేష్ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూలా అశోక్ రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్మాణ అధ్యక్షులు జిమ్మిలాల్ దుప్పిల్లి అబ్బాస్ తాటిపాముల సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య నాయకులు నాయని కృష్ణ తహశిల్దార్ హరి ప్రసాద్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం సూర్యదేవుని రథసప్తమికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సౌకర్యం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 24 (ప్రభాత వార్త):**

రథసప్తమి వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక సూర్య దేవాలయమైన సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని తిమ్మాపురం వద్ద ఉన్న అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రానికి భక్తుల సౌకర్యార్థం ప్రతి పది నిమిషాలకు ఒక ప్రత్యేక ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ సునీత మాట్లాడుతూ, రథసప్తమి పర్వదినానికి స్వామివారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున నిరంతర బస్సు సేవలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు ఈ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకొని స్వామివారి దర్శనాన్ని సులభంగా చేసుకోవాలని కోరారు.

సూర్యాపేట వార్త



## సమాజానికి వెలుగు దీపాలు ఉపాధ్యాయులే

**తుంగతుర్తి . జనవరి 24. ప్రభాతవార్త.**

ఉపాధ్యాయులే వెలుగు దీపాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. పాఠశాల విధులకు హాజరవడానికి వస్తు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఉపాధ్యాయుల ్నసస్మరణార్థం మండల విద్యాశాఖ అధికారి బోయినీ లింగయ్య అధ్యక్షతననిర్వహించిన సంతాప సభలో ఎమ్మెల్యే మందుల సామెలు పాల్గొని మృతుల కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. .ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తిరుమలగిరి సింగిల్ విండో చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ వసంత, వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల బాధ్యులు సూర్య ప్రకాష్, నవీన్ ప్రసాద్, కార్తీక్ రెడ్డి, రవిశంకర్, చిలక శ్రీనివాస్, గుజ్జ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, జిల్లా నాయకులు దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మాచర్ల అనిల్, సంగెం గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మృతుల కుటుంబ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపరచిన తర్వాతే మున్సిపల్ ఎలక్షన్ నిర్వహించాలి

**తిరుమలగిరి జనవరి 24 ప్రభాతవార్త.**



42 శాతం రిజర్వేషన్లు అమలుపరచిన తర్వాతనే మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు. అన్నారు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు పరిచిన తర్వాతనే మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ తిరుమలగిరి మండల తాహసిల్దార్ హరిప్రసాద్ కు బీసీ జెఎసి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. లేదు, కాదు, కూడదు అని, రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ఎన్నికలకు పోతే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలు మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వంగరి బ్రహ్మం, గిలగత్తుల రాము గౌడ్, దుస్సా రామ్మూర్తి, చింతకింది సోమనారాయణ, పులిమామిడి సోమయ్య, పసునూరి శ్రీనివాస్, పులిమాటి వెంకన్న, పులిమామిడి బిక్షం, సుంకరి కిరణ్, గూడూరు వెంకన్న, విజయ్, మద్దూరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన కొనసాగుతోంది

**తుంగతుర్తి. జనవరి 24. ప్రభాతవాన్తైనీ**

కోల్ మైన్ లో జరిగిన అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చాయి కాబట్టి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నాడనీ బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూకేటీఆర్ మీద హరీష్ రావు మీద అక్రమ కేసులు పెట్టి వెబ్ సిరీస్ లాగా విచారణ జరుపుతుందనీ అన్నారు. ఈ ప్రభుత్వం అవరమైతే బి ఆర్ ఎస్ పార్టీ తరుపున జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మరల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం బి ఆర్ ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతుందనీ ఆరోపించారు. మూసీ నది సుందరీకరణ పేరుతో 1 లక్ష 50 వేల కోట్ల దోపిడీని కేటీఆర్ అడ్డుకున్నాడని అని అన్నారు. బీదిగే భూములపై 10 వేల కోట్ల దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడితే అడ్డుకున్నది కేటీఆర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కొరకురాని కొయ్యగా కేటీఆర్ మారిండు కాబట్టి కేటీఆర్ మీద హరీష్ రావు మీద అక్రమ కేసులు పెడుతున్నారనీ అన్నారు. కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అవినీతి, దోపిడీ గురించి ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుత్నుదని అన్నారు.

## సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

అడ్డగూడూరు, జనవరి 24 ప్రభాత వార్త:

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం "వయోవృద్ధుల పోషణ-సంరక్షణ" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి యం. మధు (10వ తరగతి), రెండవ బహుమతి జి. ధనశ్రీ (9వ తరగతి), మూడవ బహుమతి ఎండి. అమీనా (9వ తరగతి) గెలుచుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు డిక్షనరీలు బహుమతిగా అందజేశారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌ఛార్జి అధికారితో అలాగే పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చేత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. సబిత, హెచ్ఎం వెంకటాద్రి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కానుగుల రాము, సెక్రటరీ బైరెడ్డి రామిరెడ్డి, ఉపాధ్యక్షులు జక్కుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ వార్త

## యాదగిరిగుట్ట శివారులో రౌడీ షీటర్ హత్య

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త

:యాదగిరిగుట్టలో రౌడీషీటర్ నిశాంత్ దారుణ హత్యకు గురయ్యాడు. శనివారం స్థానిక సిఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మున్సిపల్ పట్టణ పరిధిలోని మైలార్ గూడెం హరిహర కాటేజ్ లో నిశాంత్ ఠాకూర్ అనే రౌడీ షీటర్ ను ఇద్దరు స్నేహితులు శుక్రవారం రాత్రి కత్తితో పొడిచి హత్య చేశారు. నిశాంత్ పై 11 కేసులు ఉన్నాయి. నిశాంత్ ను పట్టణం నుంచి పంపించిన తర్వాత 4 నెలల క్రితం మళ్ళీ యాదగిరిగుట్టకు వచ్చాడని, ఇటీవలే మళ్ళీ ఓ కేసులో రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత స్నేహితులతో కలిసి మద్యం సేవించే క్రమంలో గొడవ జరిగిందని, స్నేహితుడిని నిశాంత్ ఇటుకతో కొట్టగా ఆగ్రహించిన మరో మరొకరు నిశాంత్ ను పట్టుకోగా కత్తితో పొడిచి పరారైనట్టు తెలిపారు. మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు.

## తాజ్ పూర్ లో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు

భువనగిరి రూరల్ జనవరి 24 ప్రభాతవార్త:



భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ ప్రజలకు ఆరోగ్య కేంద్రం ఉండాలన్న ఆలోచనతో గ్రామ సామాజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్ జిల్లా వైద్యాధికారులను సంప్రదించి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరము ఏర్పాటు చేసి శనివారం భువనగిరి మండల వైద్యాధికారిని డా,యామిని శ్రుతి ముఖ్య అతిథి హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సౌకర్యార్థం బొల్లెపల్లి వైద్య బృందం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఖీఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, గ్రామపంచాయతి పాలకవర్గం, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగన్నపేటలో ముక్త్ భారత్ అభియాన్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం క్షయ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి అభినయ్ ఆధ్వర్యంలో క్లస్టర్ పరిధిలోని 120 మంది క్షయ వ్యాధి బాధితులకు ఆహారానికి సంబంధించిన బిస్కెట్లు తదితర అందజేశారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకునేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత పిలుపు మేరకు ముస్తాబాద్ పీపుల్స్, ఎల్లారెడ్డిపేట అశ్విని ఆసుపత్రిల కు చెందిన వైద్యులు శంకర్, సత్యనారాయణ లు 60 మంది క్షయ వ్యాధి గ్రస్తుల న్యూట్రీషన్ ఫుడ్ నిమిత్తం 6 నెలలు పాటు దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరికి ప్రతి నెల రూ. 600 విలువ గల బియ్యం, పప్పు, నూనె, పల్లి, గుడ్లు , ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు వైద్యాధికారి అభినయ్ ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్, సిహెచ్ఓ రమేష్, టీబి నోడల్ అధికారి సీతామహాలక్ష్మీ ృ లతోపాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్య శిబిరానికి విశేష స్పందన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని సర్పంచ్ నేరెళ్ల విజయ్ పేర్కొన్నారు. హైదరాబాద్ ఆర్ ఎక్స వర్డ్ ఈ క్లినిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి దాదాపు 200 మందికి పలు రకాల పరీక్షలు చేశారు

## ఉచిత కంటి వైద్య శిబిరం

తుంగతుర్తి . జనవరి 24. ప్రభాత వాత్తనెల

26న తుంగతుర్తి లోని విశ్రాంతి ఉద్యోగ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారిచే ఈ శిబిరం నిర్వహించబడుతుందని అన్నారు. ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. కంటి ఆపరేషన్ కు సంబంధించిన వారు తమ వెంట హెల్త్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నవారిని వెంటనే హైదరాబాద్ కు తీసుకువెళ్లి కంటి ఆపరేషన్ ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. దీనిలో విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వం ఉద్యోగులు ,జర్నలిస్టులకు ఉచితంగా ఆపరేషన్ చేయబడని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పులుసు పుల్లయ్య, మాధవరావు, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి యాదగిరి తదితరులు ఉన్నారు.

## రాములమ్మ మృతి విప్లవోద్యమానికి తీరని లోటు

. నూతనకల్.. జనవరి 24 ప్రభాతవార్త

..పులుసు రాములమ్మ మృతి విప్లవోద్యమానికి తీరని లోటు అని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి దేవిడ్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పులుసు రాములమ్మ మృతదేహానికి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ 1979లో చిల్పకుంట్ల గ్రామంలో జరిగిన ప్రతి ఘటన పోరాటంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడంతో పాటు పార్టీకి ఎనలేని సేవలు చేసిందని అన్నారు. తన ఇంటిని పోరాటాల పొత్తిళ్లగా మార్చి ఎందరో అన్నలకు అన్నం వండిపెట్టి ఎందరో అన్నల ఆకలి తీర్చిన ఉద్యమ వీరవనిత అని అన్నారు. రాములమ్మ పార్టీకి సేవ చేస్తూనే తన కుటుంబాన్ని సరైన మార్గంలో నడిపించుకుంటూ పేదల సాధన కోసం పనిచేయాలనే తపనతో తన ముగ్గురు కుమారులను ప్రయోజకులని చేసి సమాజ సేవ చేసే విధంగా చేసిందని పేర్కొన్నారు. రాములమ్మ అంత్యక్రియలలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

గుర్రంపోడు, జనవరి 24, ప్రభాతవార్త:

గుర్రంపోడు మండలంలోని పోచంపల్లి గ్రామ వాస్తవ్యులు(గ్రామ బి.ఆర్.యస్ యూత్ అధ్యక్షుడు,బొడ్డు సత్యనారాయణ గారి కుమార్తెలు,జోష్న,హర్షిత, కుమారుడు,దినేష్ కుమార్ గార్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం చండూరు లోని భవాని ఫంక్షన్ హాల్లో శనివారం జరిగింది. నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట బి.ఆర్.యస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి,కుర్మాల్ రెడ్డి, మల్లేష్,గానుగ పల్లి సర్పంచ్ కారింగు నరసింహ,గుండ్రపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు,పోచంపల్లి సర్పంచ్ సత్తయ్య,దేవాలయ చ మల్లయ్య,బొంగరాల శ్రీను, ఎమ్మని సతీష్, సైదిరెడ్డి,శేఖర్,సత్తయ్య, సాలయ్య,వేముల శ్రీను, పోలేని యుగేందర్,సైదులు, బొడ్డు పరమేష్,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే అఖిలపక్ష సమావేశం జయప్రదం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, జనవరి 24, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ నియోజక వర్గ కేంద్రంలోని పద్మశాలి భవన్ లో ఆదివారం జరిగే అఖిలపక్ష సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు సొట్ట నరేంద్రబాబు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ లు పిలుపునిచ్చారు పిలుపు నిచ్చా రు. కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు దివంగత కర్ల రాజేష్ మృతికి కారణమైన పోలీ సులను సస్పెండ్ చేయాలని ఆత్మగౌరవ పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతి అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జిల్లాలో అన్ని రాజకీయ పార్టీల, అనుబంధ సంఘాల అఖిలపక్ష సమావేశం లు నిర్వ హిస్తున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగానే హుజూర్ నగర్ లో ని పద్మశాలి భవన్లో ఆదివారం11 గంటలకు అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తున్నా మని అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్తీక్ మాదిగ, మంద నరసింహ మాదిగ, బచ్చలకూర ప్రసాద్ మాదిగ, ఇంజమూరి మల్లన్న మాదిగ, చింత్యాల నాగయ్య మాదిగ, చిత్తాల రామచంద్రుడు మాదిగ, ఒగ్గు విశాఖ మాదిగ, మట్టపల్లి మాదిగ లు పాల్గొన్నా రు

## అర్వపల్లిలో ఘనంగా బాలిక దినోత్సవం



జాజిరెడ్డిగూడెం, జనవరి 24 (ప్రభాత వార్త)

:అర్వపల్లి మండల కేంద్రంలో జేఎన్‌టీయూ విద్యార్థినిలు జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సెలవుల సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన విద్యార్థినిలు తమ స్నేహితులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు విద్యే భవిష్యత్తుకు పునాది అని, సమాన అవకాశాలు కల్పించినప్పుడే మహిళల సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు. బాల్య వివాహాలు, లింగ వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చైతన్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలుతీవ్రంగా, ఖండిస్తున్నాం.

సూర్యాపేట, జనవరి24, ప్రభాతవార్త:

ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వంలో ఉన్న ప్రజాసేవ లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని, ఆరోగ్యాలను సైతం లెక్కచేయక రాత్రింబవళ్లు పని చేస్తూ ప్రజల పక్షాన, బాధితుల పక్షాన నిలుస్తూ బాధితులకు విలువైనసేవలు,అందిస్తున్నామని సూర్యాపేట జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్తెలిపారు. కోదాడ, నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారు ఈరోజు కోదాడ పట్టణంలో పోలీసుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ప్రజాసేవలో ఎలాంటి తారతమ్యం లేకుండా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని ప్రజల పక్షాన నిలుస్తున్న వారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని తెలిపారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని గౌరవప్రదమైన స్థాయిలో ఉన్న వారు మాట్లాడే మాటలు కావని అన్నారు. పోలీసుల మనోభావాలు దెబ్బతినేలా పోలీస్ శాఖ ప్రతిష్ట దెబ్బతినేలా అనుచిత వ్యాఖ్యలు తప్పుడు ఆరోపణలు చేసే వారిపై చట్టపరంగా ముందుకు వెళ్తామని వ్యక్తం చేశారు. ఏ రాజకీయ పార్టీ వారు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారనేది పోలీస్ శాఖ కు ముఖ్యం కాదని ప్రజల భద్రత, రక్షణ పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు.

## కాంగ్రెస్ నిరసన, ప్రెస్ మీట్

మోతె, జనవరి 25 ప్రభాత వార్త..



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి, కాంగ్రెస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం మోతె మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం, మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## గ్రామపంచాయతీల మల్టిపర్పస్ వర్కర్స్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

పాలకవీడు జనవరి 24, ప్రభాత వార్త

పాలకవీడు మండలంలోని జానపహాడ్ దర్గా వద్ద పాలకవీడు మండల గ్రామ పంచాయతీల మల్టీ పర్పస్ వర్కర్ కమిటీని శనివారంఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ఆర్ .రవి శూన్య పహాడు ,ఉపాధ్యక్షులు గా బి. కిషన్ బెట్టేతండ, కార్యదర్శిగా నాగయ్య, కోశాధికారి శ్రీను,కార్యవర్గ సభ్యులుగా చారి ,మహేష్ ,శ్రీను ,బాలు శాంతమ్మ, సరిత, శైలజ ,హేమి కృష్ణ ,సైదా లు ఎన్నికయ్యారు.

## రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలి

*గరిడేపల్లి, జనవరి 24, ప్రభాతవార్త :*



ఇటీవల లాకప్ డెత్ కు గురైన కర్ర రాజేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తగిన న్యాయం చేయాలని ఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జి బందారి ఏసన్న డిమాండ్ చేశారు. మండలంలోని సర్వారం గ్రామంలో శనివారం ఆయన మాట్లాడుతూ కర్ల రాజేష్ మరణానికి కారణమైన చిలుకూరు మండల ఎస్సై ని సస్పెండ్ చేసి, ఇతర శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేంతవరకు ఉద్యమం ఆగదని తెలిపారు. కర్ల రాజేష్ చనిపోయిన విషయంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెంటనే స్పందించాలని, రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని, అతని మరణానికి కారణమైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 5న చలో కలెక్టరేట్ ముట్టడిని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి, ఎంఎస్పి మండల అధ్యక్షులు పోలేపల్లి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి బరిగెల సతీష్, ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, మచ్చ వేణు, గ్రామ యువకులు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 24, ప్రభాత్ వార్త :*

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు ఐక్యం గా కలిసి పని చేసి హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజార్టీ కౌన్సిల్ స్థానాలు సాధిం చేందుకు కృషి చేయాలని పలువురు బిజెపి నాయకులు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణం లో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన విజ య సంకల్ప సభ మున్సిపల్ ఎన్నికల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల ను అమలు చేయలేక పోయింద ని విమర్శించారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అంటూ మోసం చేస్తూ మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు, సీట్లు సాధించే దు కు మంత్రి



ఉత్తంకుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోస పు ఎత్తులు వేస్తున్నారని అన్నా రు. పట్టణంలో పాత బస్టాండ్ లో ఎన్నో సమస్యలతో స్థానికు లు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేద ని విమర్శించారు. మున్సిపాలి టీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల ను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ నిధు లు పెద్ద మొత్తంలో తెచ్చి పట్టణ సమస్యలను పరిష్కరిస్తామని, అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మె ల్యే శానంపూడి సైదిరెడ్డి, సూర్యాపేట జిల్లా బిజేపీ అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి, పట్టణ ఎన్నికల ప్రబారి, నూకల నరసింహారెడ్డి, జిల్లా ఎన్నికల కో కన్వీనర్ రంగరాజు రుక్మారావు, పట్టణ ఎన్నికల సహ ప్రభారి వేల్పుల సుధాకర్ చింతలపూడి ఉమామహేశ్వర రావు, ఆకుల బిక్షమయ్య గౌడ్, చిత్తలూరి సోమయ్య పిడమర్తి చంద్రయ్య, బెల్లంకొండ నరేష్, సోమగాని ప్రదీప్, గుండా గోపి, కుందూరు కోటిరెడ్డి, మేళ్లచెరువు లక్ష్మణ్, ఇంటి రవి, కంటు నాగరాజు, చుక్క హరీష్, కొల్లోజు నాగేంద్ర చారి, బల్వంత్ సింగ్, గుండా నాగరాజు, కొప్పెర సాయి, రంగ నాథ్, మురళి, కల్లూరి నితిన్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి పండగ

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 24,ప్రభాతవా*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు లు స్వామివారిని దర్శించుకుని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కంఠ మహేశ్వర స్వామి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మాచవరం గ్రామం నుండి కంఠ మహేశ్వర స్వామి దేవాలయం, హిందూ స్మశాన వాటికకు వెళ్లే దారి వరకు 8 కరెంటు స్తంభాలకు లైట్లను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య,యరగాని బిక్షం,గండు సైదులు, బత్తిని వీరబాబు,చిమట సైదులు,యరగాని మట్టపల్లి,గండు అంజయ్య,బత్తిని సర్వయ్య,పెండెం మట్టపల్లి,మేకపోతుల వెంకన్న,రాగం నాగయ్య,గండు మల్లయ్య,కుక్కడపు వీరయ్య,బత్తిని నరేష్,మేకపోతుల శ్రీను,గండు వెంకన్న,గడ్డం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలకు ప్రాతినిధ్యం కల్పించాలి

### పట్టణ పద్మశాలి అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 24, ప్రభాతవార్త:*

వచ్చే మున్సి పల్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో పద్మశా లీలకు సీట్లు ఇచ్చి ప్రాతినిధ్యం కల్పించాలని పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవింద రావు కోరారు. శనివారం పట్టణ పద్మశాలి సంఘ భవనలో హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి ముఖ్య నాయకుల సమావేశం అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలో రెండు వార్డుల్లో కౌన్సిలర్లుగా పోటీ చేయుటకు



ప్రధాన పార్టీ లు అవకాశం కల్పించాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు పద్మశాలీలకు అందరూ మద్దతు గా నిలబడి ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి గంజి శివ, నాయకులు నామని చంద్రశేఖర్, ధీకొండ లక్ష్మీనారాయణ, నామ ని కుమారస్వామి, శ్రీరామ్ వెంక న్న, జల్లా సత్తయ్య, కలకుంట్ల సైదులు,ధీకొండ వెంకటేశ్వర్లు, గుర్రం శ్రీనివాస్, కొండ రాజేంద్ర ప్రసాద్, పిండిప్రోలు కోటేశ్వరరా వు, ముసిని రామయ్య, ముసిని శంబయ్య, చిన్నం నవీన్, నరేష్, ముసిని వెంకటేశ్వర్లు, గజవెల్లి వెంకటేశ్వర్లు, నామని మధు, బోల్లా వెంకటేశం, మాధవ్ తది తరులు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చిన మైనార్టీ శాఖ మంత్రి అజహరుద్దీన్

*పాలకవీడు, జనవరి 24, ప్రభాతవార్త*

పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు నిను ఇక్కడికి రావటం హజరత్ జాన్ పాక్ షాహిద్ హజరత్ మోహినుద్దీన్ షహీద్ లను దర్శించుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది అని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్, ప్రైజెస్, శాఖ మంత్రి మహమ్మద్



అజారుద్దీన్ అన్నారు.దర్గా లోపల దర్శనం అనంతరం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యక్త (బాబా), హైమద్, కందూరు ఫంక్షన్ లో పాల్గొని మంత్రి అజహరుద్దీన్ మాట్లాడుతూ నిను ఇక్కడికి రావటం మొదటిసారి ఈ దర్గా హిందూ ముస్లింలకు కులమతాలకతీతంగా కొలువైనది ఇక్కడి ప్రజల సాంప్రదాయం చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మళ్ళీ సైదులు బాబా దర్శనం కోసం వస్తా అని అన్నాడు. ఇట్టి కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు అధికారులు హమాద్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మైమద్,మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, బెట్టె తండా సర్పంచ్ మాలోతు మోతీలాల్ నాయక్, దర్గా పూజారి సయ్యద్ జానీ బాబా, బాణావత్ వెంకటి, కృష్ణ పాల్గొన్నారు.

## జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షునిగా కేశ గాని నాగేశ్వరరావు గౌడ్

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 24, ప్రభాతవార్త :*

సూర్యాపేట జిల్లా జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుని గా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కేశగాని నాగేశ్వరరావు గౌడ్ ని జై గౌడ్ జాతీయ అధ్యక్షు లు వట్టికూటి రామారావు గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు గుండ్రాయితి నారాయణ గౌడ్ సూర్యాపేట జై గౌడ జిల్లా కార్యాలయం లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షు నిగా నియమించబడిన కేశగాని ని నాగేశ్వరరావు గౌడ్ మాట్లాడు తూ జిల్లా వ్యాప్తంగా గౌడ ఉద్య



మాన్ని బలోపేతం చేస్తానని గౌడ సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. నమ్మకంతో తనకు జిల్లా అధ్య క్షునిగా బాధ్యతలు అప్పజెప్పిన జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ కి అభినందన లు తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శేష గాని నరేష్ గౌడ్, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు గాదగాని విమల గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షు లు మునుకుంట్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఆటపాటలతో బోధన

*నేరేడుచర్ల జనవరి 24 ప్రభాతవార్త*

అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో విద్యాబోధన చేస్తున్నట్లు అంగన్వాడి కేంద్రాల సూపర్వైజర్ ఎన్ రాజ్యలక్ష్మి అన్నారు, శనివారం నేరేడుచర్ల మండలం పులగం బండ తండా మూసి ఒడ్డు తండా అంగన్వాడి కేంద్రాలలో ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో పాల్గొనిమా ట్లాడుతూ ప్రీస్కూ ల్ కార్యక్రమాలు ప్రతినెల సిలబస్ ప్రకారం నిర్వహిం చడం జరుగుతుందని ,పిల్లలకు ఆట పాటల తో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగమ్మ, ఉపసర్పంచ్ బానోత్ మంగమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, వరప్రసాద్ ,గ్రామకార్యదర్శి అరుణ శ్రీ, అంగన్వాడి టీచర్లు. సైదమ్మ, శాంతి ,ఆశా కార్యకర్త జ్యోతి ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం

*హుజూర్ నగర్ రూరల్, జనవరి24,ప్రభాతవా*

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని మర్రిగూడెం గ్రామంలో శీతాకాల ప్రత్యేక శిబిరం మూడోరోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని రోడ్ల వెంబడి ఉన్న మట్టి కుప్పలను తొలగించడంతో పాటు డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తీసివేసి మురికి నీరు ప్రవహించే విధంగా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి నాగార్జున, బాలరాజు ,కళాశాల అధ్యాపకులు ప్రియాంక, వెంకటేశ్వర్లు ,నిఖిల్ శర్మ ,క్రాంతి కుమార్, జాక్టో సైదా నాయక్, మాలతి, మట్టయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.



# తెలంగాణలో తొలి అఖండ జ్యోతి సూర్య క్షేత్రంలో రథ సప్తమి వైభవం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 24 (ప్రభాత వార్త):**

తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి శ్రీ సూర్య దేవాలయంగా గుర్తింపు పొందిన సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామ పరిధిలోని శ్రీపురం గుట్టల సూర్య క్షేత్రంలో నేడు రథ సప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. పచ్చని పొలాలు, ఆహ్లాదకరమైన వాతావరణంలో మూడు కొండల మధ్య వెలసిన ఈ క్షేత్రం రాష్ట్రంలో తొలి అఖండ జ్యోతి స్వరూప సూర్య దేవాలయంగా ప్రత్యేకత సంతరించుకుంది. ఏడు సంవత్సరాల నిరంతర కృషితో కాకులరాపు జనార్దన్-రజిత దంపతులు సూర్యుని సప్తవర్ణాలను సూచించే విధంగా ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ అఖండ జ్యోతిగా ప్రజ్వరిల్లుతున్న సూర్యభగవానుడు భక్తుల పూజలు అందుకుంటున్నాడు. భూతలంపై సూర్యుడు తొలిసారిగా అడుగుపెట్టిన







ప్రదేశమని పురాణాల్లో పేర్కొనబడినట్లు ప్రచారం ఉంది. రాష్ట్రంలో అక్కడక్కడా చిన్న దేవాలయాలు ఉన్నప్పటికీ, ఇంత విశాలమైన సూర్య క్షేత్రం మరెక్కడా లేదని భక్తులు చెబుతున్నారు. సుమారు రూ.2 కోట్ల వ్యయంతో ఆలయ నిర్మాణంతో పాటు ప్రహరీ, నవగ్రహ మండలం, గోశాల, యాగశాలలను నిర్మించారు. ప్రతి ఆదివారం రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి నవగ్రహాధిపతిని ప్రసన్నం చేసుకుంటున్నారు. అలాగే పై ప్రాంగణంలోని గుట్టపై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం విశేష ఆదరణ పొందుతోంది. సూర్యదేవుని అనుగ్రహంతో పాటు హనుమంతుని దర్శనంతో బలం, ధైర్యం, కార్యసిద్ధి లభిస్తుందన్న నమ్మకం ఉంది.

నేడు రథ సప్తమి సందర్భంగా ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, అభిషేకాలతో కార్యక్రమాలు ప్రారంభమై భజన కార్యక్రమాలు కొనసాగుతాయి. అనంతరం సాయంత్రం 5గంటలకు ఉష, పద్మిని, ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణం కన్నుల పండువగా జరగనుంది. ఈ వేడుకల్లో జిల్లా మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ క్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, కొండల మధ్య సహజసిద్ధమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో విజ్ఞాన విహార ప్రదేశంగా కూడా మారింది. సూర్యుడి ఖగోళ విజ్ఞానం, నవగ్రహాల ప్రాముఖ్యత, ధ్యాన శక్తి వంటి అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉండటంతో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో సందర్శిస్తున్నారు. సుమారు రూ.2 కోట్ల వ్యయంతో ఆలయ నిర్మాణంతో పాటు ప్రహరీ, నవగ్రహ మండలం, గోశాల, యాగశాలలను నిర్మించారు. ప్రతి ఆదివారం రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి నవగ్రహాధిపతిని ప్రసన్నం చేసుకుంటున్నారు. అలాగే పై ప్రాంగణంలోని గుట్టపై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం విశేష ఆదరణ పొందుతోంది. సూర్యదేవుని అనుగ్రహంతో పాటు హనుమంతుని దర్శనంతో బలం, ధైర్యం, కార్యసిద్ధి లభిస్తుందన్న నమ్మకం ఉంది. జిల్లా మరియు పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశముందని ఆలయ కమిటీ తెలిపింది.

# గెలుపు గుర్రాల కోసం పార్టీల వేట

**– కాంగ్రెస్ దూకుడు, బిఆర్ఎస్‌కు అభ్యర్థుల కరువు**

**భూదాన్ పోచంపల్లి, జనవరి 24 (ప్రభాతవార్త):**

పోచంపల్లి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు గట్టిగా ప్రయత్నాలు చేస్తుండగా, ఒకప్పుడు కంచుకోటగా ఉన్న బిఆర్ఎస్ ఈసారి అభ్యర్థుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం జరుగుతున్న తొలి మున్సిపల్ ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రజా పాలన పేరుతో స్థానిక స్థాయిలో పట్టు సాధించాలనే లక్ష్యంతో పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. దీంతో పోచంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఆశావాహుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. గతంలో భూదాన్ పోచంపల్లి గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన తడక లత వెంకటేశం రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేశారు. అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోచంపల్లి మున్సిపాలిటీగా మారి 13 వార్డులతో ఏర్పాటు చేయబడింది. అప్పటి మున్సిపల్ ఎన్నికల్లో 10 వార్డుల్లో బిఆర్ఎస్, 2 వార్డుల్లో కాంగ్రెస్, ఒక వార్డులో బీజేపీ విజయం సాధించగా, మున్సిపల్ చైర్మన్‌గా చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ కొనసాగారు. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్‌లో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఐదు నుంచి ఆరు వార్డుల్లో మాత్రమే అభ్యర్థులు ఉండగా, మిగతా స్థానాల్లో సరైన అభ్యర్థులు లేకపోవడం పార్టీకి నష్టంగా మారుతోంది. అంతేకాకుండా గతంలో చైర్మన్‌గా ఉన్న చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ ఈసారి ఎన్నికల బరిలో దిగడం లేదన్న సమాచారం బిఆర్ఎస్ శ్రేణుల్లో నిరుత్సాహాన్ని కలిగిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తడక వెంకటేశ్వర్లు పేరు ప్రముఖంగా వినిపిస్తుండగా, అనేక మంది ఆశావాహులు రంగంలోకి దిగడం పార్టీ నాయకత్వానికి సవాలుగా మారింది.

**కాంగ్రెస్ నుంచి ఆశావాహులు...**

తడక వెంకటేశ్వర్లు, గుండ్ల వేణు, సన్న నరసింహ, కొండమడుగు భీమయ్య, కొండమడుగు ఎల్ల స్వామి, మర్రి నరసింహారెడ్డి, రావుల జంగయ్య, కుక్క కుమార్, నల్ల నాగేష్, గ్యార సందీప్, చెరుకు నరేష్, బత్క శంకర్, గంజి గణేష్, తాటి నరసింహ, రాపోలు వేణు, దేవరాయ కుమార్, బిజిలి కుమార్, అంకం మురళి, బోగ విష్ణు, మోటె రజిత రాజు, కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, ఆడేపు ఆంజనేయులు, కడవేరు వెంకటేష్, సూరపల్లి రమేష్, సూరపల్లి రాము, కూడికల శ్రీను తదితరులు ఆశిస్తున్నారు.

**బిఆర్ఎస్ నుంచి ఆశావాహులు:..**

.కర్నాటి రవి, గుండు మధు, బత్క లింగస్వామి, పెద్దల చక్రపాణి, కర్నాటి నరసింహ, కూడికల అఖిల బలరాం, రావుల శ్రీను, కొంకి లక్ష్మీనారాయణ, జింకల యాదగిరి, కొండమడుగు రవి, దోరగాండ్ల కవిత మల్లేష్, బత్క నరేష్, చింతకింది కిరణ్ తదితరులు ఆశిస్తున్నారు. మొత్తంగా చూస్తే, పోచంపల్లి మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ప్రతిష్టాత్మక సమరంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. అధికార ప్రభావంతో కాంగ్రెస్ దూకుడు కొనసాగుతుండగా, బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపికలో తీసుకునే నిర్ణయాలే ఫలితాన్ని నిర్ధారించనున్నాయి.

# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**అడ్డగూడూరు, జనవరి 24 (ప్రభాత వార్త)**

:రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నివారించేందుకు ప్రభుత్వం నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు. మండలంలోని కోటమర్తి గ్రామంలో రూ.3 కోట్ల 44 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శనివారం ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ సబ్‌స్టేషన్ ద్వారా పరిసర గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని, రైతుల వ్యవసాయానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ సురేష్, డీఈ వెంకటేశ్వర్లు , ఏడీఈ బాలయ్య, ఏఈ ఉమా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, సర్పంచులు చిత్తలూరి సోమనారాయణ, రాచకొండ రమేష్, కన్నెబోయిన లింగస్వామి, చెడె అంబేద్కర్, నాయకులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావు, వైస్ చైర్మన్ చెడె చంద్రయ్య, పాశం సత్యనారాయణ, పోలేబోయిన లింగయ్య, వల్లంబట్ల రవీందర్, మందుల సోమయ్య, తహశీల్దార్ శేషగిరిరావు, ఇన్చార్జ్ ఎంపీడీవో దేవేందర్ రావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# పాతగుట్ట బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ప్రభుత్వ విప్ బీర్లకు ఆహ్వానం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాత గుట్ట దేవస్థానంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవ ఆహ్వాన మహోత్సవం-2026 కు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యకి శనివారం ఆలయ అధికారులు, అర్చకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు, వేద పండితులు బీర్ల అయిలయ్యకి ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేసి, ప్రజాసేవలో, రాజకీయ జీవితంలో ఇంకా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, భగవంతుడి కృప ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాతగుట్ట బ్రహ్మోత్సవాలు భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన మహోత్సవమని, ఈ పర్వదినాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని తెలిపారు.



